Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 16 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 13-01-2025 పేజీలు : 12 వెల : 2/-




## ఢిల్లీలో బిజెపి గెలిస్తే మురికివాడలను కూల్చివేస్తుంది



- భూ సేకరణకే ఆ పార్టీ ప్రాధాన్యం ఇస్తోంది
- మురికివాడల వాసుల సంక్షేమం పట్టదు
- ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఆరోపణ

2లో


## ఇస్రో స్పాడెక్స్ డాకింగ్ మిషన్‌లో కీలక ముందడుగు



- మూడు మీటర్ల దూరానికి ఉపగ్రహాలు
- డిసెంబర్ 30న ఇస్రో స్పాడెక్స్ ప్రయోగం
- కొనసాగుతున్న డాకింగ్ ప్రక్రియ
- డాకింగ్ విజయవంతమైతే ఆ సాంకేతికత కలిగిన నాలుగో దేశంగా భారత్
- భారత భావి ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం

2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత



- బీజాపూర్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు గుర్తింపు
- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

2లో

# మహా కుంభమేళాకు సర్వం సిద్ధం..



- 45 రోజుల పాటు ఉత్సవం..
- 40 కోట్ల మంది వస్తారని అంచనా
- భక్తుల కోసం అత్యవసర వైద్యం, ఇతర సదుపాయాలు
- తరలిరానున్న 35 కోట్ల మంది భక్తులు!
- 45 వేల మంది పోలీసు సిబ్బంది మోహరింపు
- 13వేల రైళ్లను నడుపుతున్న రైల్వేశాఖ



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో మహా కుంభమేళాకు సర్వం సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తోంది. కాగా, సోమవారం నుంచి 45 రోజుల పాటు మహా కుంభమేళా జరగనుంది.పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే కుంభమేళాకు ఇప్పటికే సాధువులు, అఘోరాలు ప్రయాగ్ రాజ్ కు చేరుకున్నారు. కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది భక్తులు తరలివస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. సామాన్యుల నుంచి దేశాధినేతలు కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేసింది.

కుంభమేళాకు తరలివచ్చే భక్తుల కోసం దేశం నలుమూలల నుంచి ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు. భక్తుల కోసం అత్యవసర వైద్యం, ఇతర సదుపాయాలు సమకూర్చారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంగమం మహాకుంభ మేళాకు సమయం ఆసన్నమైంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు జరిగే ఆ ఆధ్యాత్మిక వేడుక ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం నుంచి మొదలుకానుంది. భూమండలం మీద అత్యంత భారీగా భక్తులు హాజరయ్యే గొప్ప ఆధ్యాత్మిక వేడుక ఇది. సోమవారం పుష్య పౌర్ణమి రోజు తొలి షాహీ స్నాన్ సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించేందుకు లక్షలాది మంది ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. గంగ, యమునలతోపాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే

మిగతా 2లో



## దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస

- వారి సామర్థ్యంతో 2047 నాటికి అభివృద్ధి భారతం అవుతుంది
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ సదస్సులో ప్రధాని

**న్యూఢిల్లీ :** భారతదేశ యువ జనాభా సామర్థ్యాలు ఎటువంటివి అంటే అభివృద్ధి చెందిన దేశం కావడానికి అవి దోహదం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉద్ఘాటించారు. ఢిల్లీలో 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందిన దేశం కావాలన్న భారత్ లక్షాన్ని కష్టమైనదిగా కొంత మంది భావించవచ్చు కానీ అది అసాధ్యం కాదని అన్నారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తి దేశ ప్రతి అడుగును, విధానాన్ని, నిర్ణయాన్ని మార్గనిర్దేశకం చేస్తుంటే భారత్ అభివృద్ధి చెందిన దేశం కాకుండా ఏ శక్తీ అడ్డుకోజాలదని ఆయన అన్నారు. దేశ యువ జనాభా బలం, సంఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. 'ముందుకు సాగడానికి

మిగతా 2లో



## కొత్త పథకానికి శ్రీకారం.. ఇంటింటికీ పైపులైన్ గ్యాస్

**అమరావతి :** తిరుచానూరులో ఇంటింటికి పైపులైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. పలువురు న్యాచురల్ గ్యాస్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఓ వినియోగదారుని ఇంట్లో చంద్రబాబు స్టవ్ వెలిగించి టీ తయారు చేశారు. పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య వ్యత్యాసం గురించి వినియోగదారుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. గతంలో గ్యాస్ ఉచితంగా అందంచిన ఘనత టీడీపీదే అని

మిగతా 2లో

## తెలంగాణలో అన్ని పార్టీలు కలిసి పనిచేయాలి: సిఎం రేవంత్




**హైదరాబాద్:** కొంతమంది ప్రజా ప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నామని కాకుండా పదవుల్లో ఉండాలనుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం.. యూనివర్సిటీలు ఉనికిని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల పోరాటాలతోనే చాలా సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వమని, గతంలో సభలో రెండు పక్షాలకు సరైన ప్రాధాన్యం ఉండేదన్నారు. కాలక్రమేణా ఆ స్ఫూర్తిని కోల్పోయామని, తమిళనాడులో అన్ని పార్టీలు ఒకటిగా పనిచేస్తాయని గుర్తు చేశారు. సమస్యలపై తెలంగాణలో కూడా అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యాధిక నిరుద్యోగ యువతకు నెలకు రూ. 8500



- ఢిల్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ వాగ్దానం
- ఇది ఉచితం కాదని, ఆర్థిక సహాయమని వివరణ

2

## భారత హైకమిషనర్‌కు బంగ్లాదేశ్ సమన్లు

2



- సరిహద్దు ఉద్రిక్తతలు కారణం

# మహా కుంభమేళాకు సర్వం సిద్ధం..

త్రివేణీ సంగమంలో సాగే ఈ మహా కుంభమేళా భూమండలంపై జరిగే మహత్తర వేడుక. ఈసారి మహా కుంభమేళాకు 35 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహా కుంభమేళాకు రెండు రోజుల ముందు శనివారం రోజు 25 లక్షల మంది పుణ్య స్నానాలు ఆచరించారు. ఆదివారం కూడా లక్షలాది మందితో ఘాట్లన్నీ కిటకిటలాడాయి.

మహాకుంభమేళా కోసం ప్రయాగ్ రాజ్‌ను అందంగా తీర్చిదిద్దారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాధువులు, సాధ్వీలు, నాగా సాధువులు, కల్పవాసీలు, భక్తులకు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే చాలా మంది ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. 10 వేల ఎకరాల పరిధిలో ఈ ఆధ్యాత్మిక నగరాన్ని ఏర్పాటు చేశారు. యాత్రికులకు ఇబ్బంది లేకుండా 1.6 లక్షల టెంట్లను, 1.5 లక్షల మరుగు దొడ్లను నిర్మించారు. 1,250 కిలోమీటర్ల పైపులైన్లతో 50 వేల నీటి కనెక్షన్లు ఇచ్చారు. 400 కిలోమీటర్ల తాత్కాలిక రోడ్లను, 30 బల్లకట్టు వంతెనలను నిర్మించారు. పారిశుద్ధ్య నిర్వహణకు 15 వేల మంది శానిటేషన్ సిబ్బందిని నియమించారు. వారి పిల్లల కోసం స్మార్ట్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధ సహా అత్యాధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నారు. మహా కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని ఇది సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు ఇది నిదర్శనమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు.మహా కుంభ్‌నగర్ ప్రపంచంలోనే అతిపెద్ద తాత్కాలిక నగరంగా నిలుస్తోంది. ఏ సమయంలోనైనా 50 లక్షల నుంచి కోటి మంది వరకు వసతి కల్పించే సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. భక్తుల భద్రతకు యూపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. పటిష్ఠ నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తోంది. ఏఐ సహకారంతో కెమెరాల ద్వారా నిఘాకు చర్యలు చేపట్టింది. 55 పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశారు. 45 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సామాజిక మాధ్యమాలపై కూడా నిరంతరం నిఘా ఉంచనున్నారు.56 మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులను మోహరించారు. నీటిలో మునిగి నిఘా ఉంచే డ్రోన్లు, కంట్రోల్ సెంటర్‌తో పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. 13 అఖాడాలకు చెందిన సాధువులు మహా కుంభమేళాలో పాల్గొననున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న వివిధ కార్యాలయాల గోడలపై దేవతామూర్తుల చిత్రాలను వేశారు. రద్దీ నిర్వహణ కోసం వివిధ క్రాస్‌రోడ్స్, ట్రై జంక్షన్స్ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రవేశద్వారాల వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేశారు. అయోధ్యలో బాలరాముడు కొలువుదీరిన తర్వాత జరుగుతున్న తొలి కుంభమేళా కావడంతో దీనికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. జనవరి 13న పుష్యపౌర్ణమి, 14న మకర సంక్రాంతి, 29న మౌని అమావాస్య, ఫిబ్రవరి 3న వసంత పంచమి, ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి, 26న మహా శివరాత్రి సందర్భంగా కుంభమేళాకు భారీగా భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే కోట్ల మంది భక్తుల కోసం రైల్వేశాఖ 3వేల ప్రత్యేక రైళ్లతోపాటు మొత్తంగా 13 వేల రైళ్లను నడుపుతోంది. సుమారు 2 కోట్ల మంది రైళ్ల ద్వారా వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. 9 కీలకమైన రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు.

# దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస

ఏ దేశానికైనా భారీ లక్ష్యాలు నిర్దేశించవలసి ఉంటుంది. ఇప్పుడు భారత్ ఇదే చేస్తోంది' అని మోడీ చెప్పారు.

దేశం వివిధ రంగాల్లో గడువు కన్నా ముందే ఎన్నో లక్ష్యాలు సాధిస్తోందని ఆయన తెలిపారు. 2030 నాటికల్లా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిళితం చేయాలని భారత్ లక్ష్యం నిర్దేశించుకున్నదని, ఆ టోగానే దేశం లక్ష్యం చేరుకుంటుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఒక్కటే దేశాన్ని ముందుకు తీసుకుపోజాలదని ప్రధాని అన్నారు. 'వికసిత్ భారత్' మోడీ ఒక్కరిదే కాదని, మీ అందరిదీ అని ఈ సదస్సు కోసం దేశం అంతటి నుంచి వచ్చిన యువజనులతో ఆయన చెప్పారు. వారి అభిప్రాయాలు దేశ విధానాల్లో భాగం అవుతాయని, దేశానికి దిశ సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆశావహ లక్ష్యాల సాధనకు దేశంలోని ప్రతి పౌరుని క్రియాశీలక భాగస్వామ్యం, సంఘటిత కృషి అవసరమని ఆయన సూచించారు. భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటి దిశగా చిత్తశుద్ధితో కృషి చేయవలసిన ఆవశ్యకత గురించి చెప్పడానికి ప్రధాని మోడీ 1930 దశకంలో ఆర్థిక సంక్షోభం దరిమిలా యుఎస్ ఉత్థానాన్ని, మౌలిక సౌకర్యాలు లేని వెనుకబడిన ప్రాంతం నుంచి ప్రధాన ఆర్థిక శక్తిగా సింగపూర్ వృద్ధి చెందడాన్ని ఉటంకించారు.

భారత్ ఏ విధంగా బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా మారిందీ, కొవిడ్ వైరస్‌కు వ్యతిరేకంగా వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసి, తన జనాభాకు టీకాలు వేసిందీ ప్రధాని మోడీ వివరించారు. 2047 వరకు 25 సంవత్సరాలు భారత్‌కు అమృత్ కాలం అని మోడీ స్పష్టం చేస్తూ, యువ జనాభా వికసిత్ భారత్ కలను సాఫల్యం చేస్తుందని తనకు పూర్తి నమ్మకం ఉందని తెలియజేశారు.

ఆకస్మిక పరివర్తనకు ఇదే తగిన సమయం అని ఆయన అన్నారు. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని కూడా దేశం ఆశిస్తోందని, పూర్తి అంకితభావంతో ఆ దిశగా కృషి చేస్తోందని ఆయన చెప్పారు. స్వామి వివేకానందకు యువ తరంపై అపార విశ్వాసం ఉందని, అన్ని సమస్యలకు యువజనులు పరిష్కారాలు కనుగొనగలరని అన్నారని ఆయన తెలియజేశారు. తనకు ఆయన మాటలపై సంపూర్ణ విశ్వాసం, 'గుడ్డి నమ్మకం' ఉన్నాయని మోడీ చెప్పారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆయన జయంతిని జాతీయ యువజనోత్సవంగా పాటిస్తున్నారు. భారత అభివృద్ధిలో అధిక వృద్ధి పాత్ర గురించి మోడీ నొక్కిచెబుతూ, వివిధ రంగాల్లో దేశ సామర్థం, బడ్జెట్ ఆర్థికవ్యవస్థ వృద్ధితో ఎలా వృద్ధిచెందాయో తెలియజేశారు.

మౌలిక వసతుల కోసం బడ్జెట్ పది సంవత్సరాల్లో ఆరింతలు అయిందని ఆయన తెలిపారు. భారత ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కావడానికి ముందుకు సాగుతోందని ప్రధాని స్పష్టం చేస్తూ, వచ్చే దశాబ్దం నాటికి అది 10 ట్రిలియన్ డాలర్లను అధిగమిస్తుందని సూచించారు.

# భారత హైకమిషనర్‌కు బంగ్లాదేశ్ సమన్లు

**ఢాకా :** సరిహద్దు ఉద్రిక్తతలపై భారత్ హైకమిషనర్ ప్రణయ్ వర్మను బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వశాఖ ఆదివారం సమన్ చేసింది. ద్వైపాక్షిక ఒప్పందానికి విరుద్ధంగా భారత బంగ్లాదేశ్ సరిహద్దు పొడుగునా ఐదు చోట్ల కంచె నిర్మాణానికి భారత్ ప్రయత్నిస్తోందని ఢాకా ఆరోపించిన కొన్ని గంటల తరువాత ఈ పరిణామం చోటు చేసుకున్నది. వర్మ మధ్యాహ్నం సుమారు 3 గంటలకు మంత్రిత్వశాఖ కార్యాలయంలోకి వెళుతూ కనిపించారు. విదేశాంగ శాఖ కార్యదర్శి జషిమ్ ఉద్దీన్‌తో ఆయన సమావేశం సుమారు 45 నిమిషాల సేపు జరిగింది. వారి మధ్య చర్చల గురించి మధ్యంతర ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రకటనా విడుదల చేయలేదు. కానీ హైకమిషనర్‌ను సమన్ చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. అయితే, సమావేశం అనంతరం మీడియాతో వర్మ మాట్లాడుతూ, ఢాకా, న్యూఢిల్లీ మధ్య 'భద్రత కోసం సరిహద్దులో కంచె వేసే విషయమై అవగాహనలు ఉన్నాయి' అని తెలియజేశారు. 'మా రెండు సరిహద్దు కాపలా సంస్థలు బిఎస్‌ఎఫ్, బిజిబి ఈ విషయమై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటున్నాయి. ఈ అవగాహనను అమలు జరుపుతారని, సరిహద్దు పొడుగునా నేరాల కట్టడికి సహకారాత్మక దృక్పథం అనుసరిస్తారని ఆశిస్తున్నాం' అని వర్మ తెలిపారు.

# శబరిమలలో పెరిగిన భక్తుల రద్దీ.. పంబ వరకు భక్తుల క్యూలైన్

**శబరిమల :** శబరిమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జనవరి 14న పండుగ రోజు మకర జ్యోతిని దర్శించుకోవడానికి తరలివస్తున్నారు భక్తులు. అయ్యప్ప దర్శనానికి 12 గంటలకు పైగా సమయం పడుతోంది . పంబ వరకు అయ్యప్ప భక్తుల క్యూ లైన్ ఉంది. అయితే భక్తుల రద్దీ కారణంగా కేవలం 4 వేల మందికి మాత్రమే స్పాట్ దర్శనం కల్పించారు. దీంతో సోమవారం నుంచి ఆన్‌లైన్ దర్శనాలు కుదించారు అధికారులు. సోమవారం 50 వేల మందికి మాత్రమే దర్శనం కల్పిస్తున్నారు.

మంగళవారం 40 వేల మందికి మాత్రమే దర్శనం కల్పిస్తున్నారు. ఈనెల 15వ తేదీన 60 వేల మందికి ఆన్‌లైన్ దర్శనం కల్పిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు , ట్రావెన్‌కోర్ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. తెలంగాణకు చెందిన రమేశ్ అనే వ్యాపారవేత్త అయ్యప్పస్వామికి బంగారు విల్లు , బంగారు బాణం , వెండి ఏనుగులను బహుకరించారు.

**తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల**

తిరుపతి ఘటనతో, మరోసారి గత విషాదాలను, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంది శబరిమల. ఇక మకరవిళక్కు%ౌ%. ఈ నెల 14న సంక్రాంతి నాడు రానుంది. ఆ రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు..మకరజ్యోతి ముమ్మార్లు కనిపిస్తుంది. ఇప్పటికే లక్షలాదిమంది భక్తులతో శబరిమల కిటకిటలాడుతోంది. ఇక మకర జ్యోతి దర్శనం ఇచ్చే రోజున ఆ జన సందోహం%ౌ%మరింత భారీగా మారుతుంది. ఆ సమయంలో ఎలాంటి తోపులాటలు, తొక్కిసలాటలకు తావు ఇవ్వకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. మకర జ్యోతి దర్శనం కోసం ఇప్పటికే శబరిమలకు లక్షలాదిగా పోటెత్తారు భక్తులు. అయితే తిరుపతి తొక్కిసలాట ఘటనతో శబరిమల ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. మకరజ్యోతి నాడు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే ఆన్‌లైన్ దర్శనాల టికెట్ల సంఖ్యను అధికారులు కుదించారు.

# దేశంలో గోల్డ్ నిల్వలు ఎన్ని టన్నులో తెలుసా.? ఒక్క ఆర్బీఐ దగ్గరే ఇంత ఉందా..

వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి. ఈ క్రమంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నవంబర్ 2024లో మరో ఎనిమిది టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ నెలలో 53 టన్నుల విలువైన లోహాన్ని సమిష్టిగా కొనుగోలు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ కొనుగోళ్లను మరింతగా పెంచాయని తాజా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక తెలిపింది.

**కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌బీఐ సరికొత్త రికార్డు సృష్టించింది.**

నవంబర్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టడం, ఎన్నికల తరువాత, విలువైన లోహాన్ని సేకరించేందుకు కొన్ని సెంట్రల్ బ్యాంకులకు అదనపు ప్రోత్సాహాన్ని అందించి ఉండవచ్చునని నివేదిక స్పష్టం చేసింది. ఇతర సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే ఆర్‌బిఐ కూడా బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగానే నవంబర్ 2024లో 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌బీఐ సరికొత్త రికార్డు సృష్టించింది. జనవరి 3తో ముగిసిన వారానికి భారత విదేశీ మారక నిల్వలు 5.7 బిలియన్ డాలర్లు తగ్గి 634.59 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. అయితే, గణాంకాల ప్రకారం, భారత్‌లో మొత్తం బంగారం నిల్వలు 876 టన్నులకు చేరుకున్నాయి.

జనవరి 3తో ముగిసిన వారానికి భారత విదేశీ మారక నిల్వలు 5.7 బిలియన్ డాలర్లు తగ్గి 634.59 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. అయితే, గణాంకాల ప్రకారం, భారత్‌లో మొత్తం బంగారం నిల్వలు 876 టన్నులకు చేరుకున్నాయి.

2024లో అత్యధిక బంగారం కొనుగోలు చేసిన దేశాల్లో ఆర్‌బీఐ రెండో స్థానంలో ఉండగా, మొదటి స్థానంలో పోలాండ్ నిలిచింది. నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలాండ్ మొత్తం 90 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ఆ దేశం నవంబర్ నెలలోనే ఏకంగా 21 టన్నుల బంగారం కొనడం గమనార్హం. దీంతో ఆదేశం వద్ద గోల్డ్ నిల్వలు 448 టన్నులకు చేరాయి.

ఇక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ 2024లో మొత్తం 11 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. కజకిస్తాన్ 5 టన్నులు, చైనా 5 టన్నులు, జోర్డాన్ 4 టన్నులు కొనుగోలు చేయగా.. తుర్కియే 3 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ఇక సింగపూర్ మానిటరీ అథారిటీ 2024లో 7 టన్నుల బంగారం విక్రయించింది. దీంతో ఆ దేశం వద్ద 223 టన్నుల బంగారం ఉంది.

ద్రవ్యోల్బణం సమయంలో బంగారం కొనడం ఆర్థికంగా మంచిదని భావిస్తారు. ఇది కాకుండా, డీమోనిటైజేషన్ సమయంలో కూడా దాని విలువ చెక్కుచెదరకుండా ఉంటుంది. ప్రపంచంలో ఆర్థిక అస్థిరత కాలం ఉన్నప్పుడు, బంగారం ఒక సురక్షితమైన సంపదగా పరిగణించబడుతుంది. ప్రపంచ లేదా స్థానిక ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం ధరలు పెరుగుతాయి. మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు.. ఈక్విటీ మార్కెట్‌లో అనిశ్చితి ఉన్నప్పుడు, బంగారాన్ని కొనుగోలు చేయడం లాభదాయకమైన ఒప్పందంగా ఆర్థిక నిపుణులు చెబుతున్న మాట.

# అది భారత్ రేంజ్ అంటే.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు ఇంజిన్..

భారతీయ రైల్వే అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది.. గతంలో ఎన్నడూ లేని విధంగా రైల్వే ఆధునికీకరణకు ప్రణాళికలు రచించడంతోపాటు.. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకెళ్తోంది.. ఒకప్పుడు బొగ్గు ఇంజిన్లతో నడిచిన రైళ్లు ఆ తర్వాత డీజిల్.. ఇప్పుడు పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ రైళ్లుగా రూపాంతరం చెందాయి. ఆ తర్వాత ఆధునిక హంగులు జోడిస్తూ.. వందే భారత్ పట్టాలెక్కించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో నూతన ఆవిష్కరణ వేపు అడుగులు వేస్తోంది. కొంతకాలంలోనే.. బుల్లెట్ రైళ్లను పట్టాలెక్కించేందుకు ప్లాన్ ను రచించింది..హైడ్రోజన్ రైలును అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సమాయత్తమవుతోంది. ఈ క్రమంలోనే.. భారతీయ రైల్వే మరో మైలురాయిని సాధించింది%ౌ% స్వదేశీ 1,200 %నూ% హైడ్రోజన్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనది..

భారతీయ రైల్వే అభివృద్ధి చేసిన హైడ్రోజన్‌తో నడిచే రైలు ఇంజిన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనదని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్ సందర్భంగా "గ్రీన్ కనెక్షన్లు: సుస్థిర అభివృద్ధికి సహకారం" అనే ప్లీనరీ సెషన్‌లో అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ప్రపంచంలోని నాలుగు దేశాలు మాత్రమే ఇటువంటి రైలు ఇంజిన్‌లను తయారు చేస్తున్నాయని చెప్పారు.

"వారు 500 నుండి 600 హార్స్‌పవర్ల మధ్య ఉత్పత్తి చేస్తారు.. అయితే భారతీయ రైల్వేలు స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తి చేసే ఇంజిన్ 1,200 హార్స్‌పవర్‌ల ఉత్పత్తిని కలిగి ఉంది.. ఈ విభాగంలో ఇప్పటివరకు అత్యధికం" అని వైష్ణవ్ చెప్పారు జింద్-సోనిపట్ మార్గంలో త్వరలో హర్యానాలో మొదటి రైలు ట్రయల్ రన్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇంజిన్ తయారీ పూర్తి కాగా, దాని సిస్టమ్ ఇంటిగ్రేషన్ ప్రస్తుతం పురోగతిలో ఉందని వైష్ణవ్ పేర్కొన్నారు. దేశం ఇంత స్థాయిలో హైడ్రోజన్‌తో నడిచే రైలు ఇంజిన్‌ను నిర్మించగలిగినప్పుడు..

ట్రక్కులు, టగ్‌బోట్‌లు.. ఇతర వాటి కోసం.. పవర్ రైళ్లను తయారు చేయడానికి ఉపయోగించే ఈ సాంకేతికతను ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. ఇటువంటి సాంకేతిక పురోగతి దేశానికి విశ్వాసాన్ని ఇస్తుందని, సాంకేతిక స్వయం సమృద్ధిని సాధించే విషయంలో భారతదేశం చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని.. విలువ గొలుసులో భాగాలను తయారు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలిస్తే మురికివాడలను కూల్చివేస్తుంది

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో రానున్న శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చినట్లయితే నగరంలోని అన్ని మురికివాడలను కూల్చివేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం ఆరోపించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఢిల్లీ షాకూర్ బస్తీ ప్రాంతంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, మురికి వాడల వాసుల సంక్షేమం కన్నా భూ సేకరణకే బిజెపి ప్రాధాన్యం ఇస్తోందని కూడా ఆరోపించారు. 'వారికి ముందు మీ వోట్లు, ఎన్నికల అనంతరం మీ భూమి కావాలి' అని కేజ్రీవాల్ బిజెపిని ప్రస్తావిస్తూ చెప్పారు.బిజెపి చేపట్టిన 'జహాఁ ఝుగ్గి వహాఁ మకాన్' (ఎక్కడ మురికివాడలు ఉంటే అక్కడ ఇళ్లు) అన్న పథకాన్ని కూడా ఆయన విమర్శిస్తూ, అది కంటితుడుపు అని అన్నారు. 'గడచిన ఐదు సంవత్సరాల్లో వారు మురికివాడల వాసుల కోసం కేవలం 4700 ఫ్లాట్లు నిర్మించారు' అని ఆయన చెప్పారు.

మురికివాడల వాసుల అవసరాలను పరిగణించకుండానే ప్రస్తుతం వారి అధీనంలోని భూమిని స్వాధీనం చేసుకోవాలని బిజెపి యోచిస్తోందని కూడా కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ వెంట షాకూర్ బస్తీ నియోజకవర్గం ఆప్ అభ్యర్థి, పార్టీ సీనియర్ నేత సత్యేందర్ జైన్ ఉన్నారు. జైన్ నాలుగవ సారి ఈ సీటును తిరిగి గెలుచుకోవాలని వాంఛిస్తున్నారు. ఆయన 2013, 2015, 2020 సంవత్సరాల్లో ఎన్నికల్లో గెలిచారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని 70 సీట్లలోకి 62 సీట్లను గెలుచుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారంపై కన్ను వేసింది.

# ఇస్రో స్పాడెక్స్ డాకింగ్ మిషన్‌లో కీలక ముందడుగు

**బెంగళూరు :** భవిష్యత్ ప్రయోగాల నిమిత్తం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ఉపగ్రహాల డాకింగ్ ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండింటినీ విజయవంతంగా మూడు మీటర్ల దూరానికి తీసుకువచ్చారు. డేటా విశ్లేషణ అనంతరం డాకింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. డిసెంబర్ 30న ఈ మిషన్‌ను ఇస్రో లాంచ్ చేసింది. చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే దీని లక్ష్యం.

ఈ ప్రయోగం విజయవంతం అయినట్లయితే డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద ఉంది. చంద్రునిపై నమూనాలు సేకరించి భూమిపైకి తీసుకురావడం, అంతరిక్షంలో భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు, 2040 నాటికి చంద్రునిపైకి మనుషులను పంపడం వంటి లక్ష్యాలకు ఈ ప్రయోగం ఎంతో కీలకం. ప్రస్తుతం డాకింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

# విద్యాధిక నిరుద్యోగ యువతకు నెలకు రూ. 8500

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి వచ్చిన పక్షంలో విద్యాధిక నిరుద్యోగ యువజనులకు ఒక ఏడాది పాటు ప్రతి నెల రూ. 8500 అందజేస్తామని కాంగ్రెస్ ఆదివారం వాగ్దానం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రారంభించిన మూడవ పథకం ఇది. 'యువ ఉడాన్ యోజన' కింద ఆర్థిక సహాయం అందజేయనున్నామని, ఇది ఉచితం కాదని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ విలేకరుల గోష్ఠిలో స్పష్టం చేశారు. 'ఒక కంపెనీ, ఫ్యాక్టరీ లేదా సంస్థలో తమ నైపుణ్యం ప్రదర్శించే యువజనులకు మేము ఆర్థిక సహాయం అందజేస్తాం. వారు ఆ సంస్థల ద్వారా డబ్బు అందుకుంటారు. ఇంటి దగ్గర కూర్చుని ఎవరైనా డబ్బు అందుకునే పథకం కాదు ఇది'అని పైలట్ వివరించారు.

'ఈ సహాయం కేవలం ఆర్థికం కాదు. తాము శిక్షణ పొందిన రంగాల్లో వారు కుదురుకునేందుకు మేము ప్రయత్నిస్తాం%ఆ% దాని వల్ల వారు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు' అని పైలట్ పేర్కొన్నారు. ఎఐసిసి ఢిల్లీ ఇన్‌చార్జి ఖాజీ నిజాముద్దీన్, ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వరుణ్ చౌదరి కూడా విలేకరుల గోష్ఠికి హాజరయ్యారు. ఈ పథకానికి సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆ నేతలు విలేకరుల గోష్ఠిలో ఆవిష్కరించారు. కాంగ్రెస్ మహిళల కోసం నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం వాగ్దానం చేస్తూ ఈ నెల 6న 'ప్యారీ దీదీ యోజన'ను, రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యాన్ని వాగ్దానం చేస్తూ 8న 'జీవన్ రక్షా యోజన'ను ప్రకటించిన విషయం విదితమే.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని పోలీసులు ప్రకటించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల సంయుక్త బృందం యాంటి-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని సుందర్‌రాజ్ వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. చనిపోయిన ముగ్గురు మావోయిస్టులు యూనిఫామ్‌లో ఉన్నారని వివరించారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. గతేడాది నవంబర్ నుంచి నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. 2025లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కలిపి ఇప్పటికే 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో అటవీప్రాంతంలో మూడు రోజులపాటు జరిగిన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు నక్సల్స్ చనిపోయారు. జనవరి 6న ఈ ఆపరేషన్ ముగిసింది.

ఇక జనవరి 9న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. జనవరి 3న రాయ్‌పూర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గతేడాది 2024లో రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 219 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

# కొత్త పథకానికి శ్రీకారం.. ఇంటింటికీ పైపులైన్ గ్యాస్

అన్నారు. "నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి.. 24 గంటలు గ్యాస్ సరఫరా చేసేందుకు నేరుగా పైపులైన్ ద్వారా న్యాచురల్ గ్యాస్ సరఫరా ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రతి ఇంటికి గ్యాస్ సరఫరా చేసేందుకు ఐదు కంపెనీలను సంప్రదించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామన్నారు. ఇంటింటికి గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్య ప్రణాళికలు రూపొందించామన్నారు. దాదాపు 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారనుందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో 40 శాతం గ్యాస్ అందుబాటులో ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని.. భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతులు కూడా చేస్తామన్నారు.

సత్యమేవ జయతే


## ఎడిటోరియల్

# పెరుగుతున్న అంతరాలు!



ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోయిఫిషెంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అని మొదలుబెట్టి, ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ దేశం కోవిడ్ సంక్షోభం అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్నారు. అందుకు ఇంగ్లీషు అక్షరం వి తరహా అభివృద్ధి అంటే గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ వంటి వామపక్ష ఆర్థికవేత్తలు బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ఇంగ్లీషు అక్షరం వి నమూనా కాకుండా కె తరహాలో పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ (కె లో పైభాగం) అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని (కె లో కింది భాగం) వివరించారు. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది.దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 25.5 (1961-65) నుండి 15.8 (2020-21) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు అదేవిధంగా స్కాండినేవియా దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి

# బిజెపి హఠావో.. ఢిల్లీ బచావో.. తీర్పు ఎటు?

దేశ రాజధాని మాత్రమేగాక బిజెపి భవిష్యత్తు అంచనాలపై తీవ్ర ప్రభావం చూపే ఢిల్లీ శాసనసభ ఎన్నికలు రానే వచ్చాయి. ఫిబ్రవరి 5న ఎన్నికలు, 8న ఫలితాల ప్రకటన ఎలా వుంటుందనే దానిపై దేశమంతా ప్రత్యేకాసక్తిగా ఎదురు చూస్తుంది. ఢిల్లీ రాజధాని మాత్రమే గాక వివిధ రాజకీయ శక్తుల మధ్య పోరాటంలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. దీర్ఘకాలం పాటు బిజెపి పట్టులో వుండి తర్వాత కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన శాసనసభ వరకూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ పయనం ఎటు? స్థానికంగానేగాక దేశ రాజకీయాల్లోనే కొత్త మలుపుగా ఏర్పడిన కొద్ది కాలంలోనే అధికార పార్టీగా మారి ఆ పైన పంజాబ్‌కూ విస్తరించిన తొలి ప్రాంతీయ పార్టీగా ఆప్ ఇక్కడ తన పట్టు నిలబెట్టుకుంటుందా? ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఇ.డి కేసులలో వరుసగా సవాళ్లనెదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఇతర నాయకుల ప్రభావం ఇప్పుడెలా వుంటుంది? కేంద్ర పాలిత ప్రాంతంగా వుంటూనే రాష్ట్ర హెూదా పొందిన ప్రత్యేక రాజ్యాంగ నిబంధనల కింద అటు మోడీ ప్రభుత్వ చెలగాటాలకు కొట్టుమిట్టాడే ఎన్‌సిఆర్‌డి (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఢిల్లీ) ప్రతిపత్తి నిలబడుతుందా? ఈ కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పుల స్ఫూర్తి నిలబడేలా ప్రజల తీర్పు రావడానికి ఏం చేయాలి? ఇవన్నీ ఈ ఎన్నికలలో కీలక ప్రశ్నలుగా వున్నాయి.1952లో ఏర్పడిన ఢిల్లీ అసెంబ్లీ అనేక మలుపులు చూసింది. 1956లో దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా నేరుగా రాష్ట్రపతి ఆధ్వర్యంలోకి మార్చారు. మంత్రివర్గాన్ని, శాసనసభను రద్దు చేసి మునిసిపల్ కార్పొరేషన్‌గా చేశారు. పదేళ్ల తర్వాత 1966లో ఢిల్లీకి నిర్ణయాధికారాలు లేని మెట్రోపాలిటన్ కౌన్సిల్‌గా మార్చారు. ఆ కౌన్సిల్‌గా వున్నంత కాలం అప్పటి జనసంఘం, బిజెపి/ఆరెస్సెస్‌ల ఆధిపత్యమే నడుస్తుండేది. వాజ్‌పేయి, రాజేశ్ ఖన్నా, సిఎం స్టీఫెన్ వంటి హేమాహేమీలు పోటీ చేస్తుండేవారు. 1991లో 69వ రాజ్యాంగ సవరణ ద్వారా మళ్లీ అసెంబ్లీని తీసుకురావడమే గాక ఎన్‌సిఆర్‌డిగా ప్రకటించారు. 1993 ఎన్నికల్లో బిజెపి గెలిచాక మదన్‌లాల్ ఖురానా, తర్వాత సాహెబ్ సింగ్ వర్మ బిజెపి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఖురానా అవినీతి ఆరోపణల్లో దిగిపోయాక వచ్చిన వర్మ కూడా విమర్శలపాలు కావడంతో ఆఖరి అస్త్రంగా సుష్మా స్వరాజ్‌ను కొద్ది వారాల ముఖ్యమంత్రిని చేశారు. కానీ కాంగ్రెస్ సీనియర్ షీలా దీక్షిత్ ముందు స్వరాజ్ తట్టుకోలేకపోయారు.1998 నుంచి 2013 వరకూ షీలా దీక్షిత్ అప్రతిహతంగా పాలించారు. అయితే కాంగ్రెస్ యుపిఎ2 వరుస కుంభకోణాల కేసులలో చిక్కిపోయాక అంతా తలకిందులైంది. సరిగ్గా ఆ అవినీతిపై పోరాటంలో అన్నా హజారేతో కలసి పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరికొందరు విద్యాధిక నేతలతో, మాజీ అధికారులతో కలసి ఆప్ స్థాపించారు. పౌర సమస్యల పరిష్కారం, అవినీతి నిర్మూలన వాగ్దానాలతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లారు. 2013లో 28 స్థానాలతో ఆప్ పెద్ద పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ 13 స్థానాలు పొందింది. కాంగ్రెస్ ఆలస్యంగా ఆప్‌కు మద్దతు ప్రకటించినా కేజ్రీవాల్ 49 రోజుల్లోనే రాజీనామా చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించినా 2015లో జరిగిన శాసనసభ ఎన్నికలకు వచ్చేసరికి ఆప్ 70లో 67 సీట్లు గెలుచుకుని విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్‌కు ఒక్క స్థానం రాకపోగా బిజెపి మూడు సీట్లకు పరిమితమైంది. ఆప్ పాలనలో కొన్ని లోపాలు, అస్పష్టతలు వున్నా బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రజల మద్దతుతో 2020లో మళ్లీ విజయం సాధించగలిగింది. కాకపోతే ఈ సారి 62 స్థానాలకు పరిమితమవగా బిజెపి బలం పెంచుకుంది. కాంగ్రెస్ ఎంత హడావుడి చేసినా ప్రజల ఆదరణ పొందలేకపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆధిక్యత సాధించిన బిజెపి మరీ ముఖ్యంగా ప్రధాని మోడీ ఢిల్లీని కైవశం చేసుకోవడానికి అన్ని అస్త్రాలు ప్రయోగించారు. పైగా ఈలోగా 2022లో పంజాబ్‌లోనూ ఆప్ అధికారంలోకి రావడం వారికి మరింత కంటగింపుగా మారింది.

రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించారు. పోలీసుల పహారా నుంచి గాలింపుల దాకా, ఆర్థికాంశాలు కీలక నియామకాల దాకా ప్రతిదీ లెఫ్టినెంట్ గవర్నర్ చేస్తుంటే ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి నిస్సహాయంగా చూడవలసిన పరిస్థితి కల్పించారు. దీనిపై ఆప్ ప్రభుత్వం కేసు వేయగా సుప్రీం కోర్టు కూడా రాజ్యాంగ ప్రకారం భద్రత, పర్యావరణం వంటివి తప్ప మిగిలిన విషయాల్లో ఢిల్లీ ప్రభుత్వమే నిర్ణయాత్మకమని తీర్పు చెప్పింది. దాంతో 2023 మార్చిలో రాజ్యాంగాన్ని మార్చి ప్రభుత్వమంటే లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనన్నట్టు సవరించారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని కేజ్రీవాల్‌తో సహా అనేక మందిని అరెస్టు చేసి కేంద్ర పెత్తనమే సాగించారు. దేశానికి ప్రతీకగా భిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలతో కూడిన ఢిల్లీని వారి తీర్పు ప్రకారం గాక తమ రాజకీయ అవసరాల మేరకు పాలించాలనుకోవడం మోడీ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనం.

లిక్కర్ స్కాం అనేది ఆధారంగా తీసుకుని ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం తత్ఫలితమే గానీ ఢిల్లీ ఎన్నికల్లో మాత్రం ఆప్‌కూ కాంగ్రెస్‌కు లేక మరే భాగస్వాములకూ అవగాహన, సర్దుబాట్లు జరగలేదు. ఈ సమయంలో బిజెపిని ఓడించడం, ఢిల్లీ రాజ్యాంగ ప్రతిపత్తిని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యం గనక అందుకు కారణమైన బిజెపిని ఓడించడం కీలకంగా ముందుకొచ్చింది. ఎన్నికల పోరాటం కూడా దానికి తగినట్టే జరగనుంది.

మూడు పార్టీల మధ్య పోటీ అంటున్నా వాస్తవంలో బిజెపి, ఆప్‌లకే కీలక సమరం జరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ఆప్‌కు 53.57 శాతం, బిజెపికి 38.5 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్‌కు కేవలం 4.26 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. బిజెపి లోక్‌సభ స్థానాలన్నీ తెచ్చుకున్నా గతంలో వలెనే శాసనసభలో అది నిలుస్తుందా అనేది ప్రశ్నగా వుంది. ఇండియా వేదిక పార్టీల మధ్య తేడాలున్నా బిజెపి ఏకపక్ష దాడి నుంచి ఢిల్లీ రాజ్యాంగ స్థానాన్ని కాపాడుకోవాలన్న దానిపై ఏకాభిప్రాయం వుంది. వామపక్షాలు, సిపిఎం గట్టిగా అదే వైఖరి ప్రకటించాయి. సిపిఎం, సిపిఐ, ఎంఎల్ పార్టీలు చెరో రెండు స్థానాల్లో పోటీ చేస్తూ మిగిలిన సీట్లలో బిజెపిని ఓడించేవారికే మద్దతునివ్వాలని ప్రకటించాయి. సమాజ్‌వాది పార్టీ టిఎంసి ఆప్‌ను బలపరుస్తున్నాయి. కాంగ్రెస్ విషయానికి వస్తే ఇటీవల హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేని చోట మాత్రం ఇతరులు ఇవ్వాలని కోరుకోవడం ఇండియాలో భాగస్వాములు ఆమోదించడం లేదు. ఢిల్లీ వరకైతే ఆప్, కాంగ్రెస్ రెండూ వంటరిగానే వెళతామని గతంలోనే ప్రకటించాయి. ఆప్ కూడా అదే కోరుతున్నట్టు కనిపిస్తుంది. ఎందుకంటే ఢిల్లీలో సిక్కులపై సాగిన మారణకాండ బిజెపి అమ్ముల పొదిలో నిరంతరం అస్త్రంగా వుంది. ఇప్పటికీ ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పై వ్యాఖ్యలతో చర్చ దారి తప్పించే ప్రయత్నం చేస్తూనే వుంటారు. తాజాగా బిజెపి మాజీ ఎంపి రమేష్ బిధూరి ఢిల్లీ రోడ్ల మరమ్మతుల సాకుతో ప్రియాంక పట్ల అభ్యంతరకరంగా మాట్లాడ్డం, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి పైనా చవకబారు వ్యాఖ్యలు చేయడం ఇందులో భాగమే. అతిషిని అధికార నివాసం శేష్ మహల్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్న బిజెపి నేతలు దానిపైనే పెద్ద ఎన్నికల చర్చ చేసి దారి తప్పించాలని పాచికలు వేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి తమ ముఖ్యమంత్రి అభ్యర్థులెవరో చెప్పలేదు గానీ ఆప్ మాత్రం మళ్లీ కేజ్రీవాల్‌ను తేవాలన్నదే నినాదంగా చేసుకున్నది. ఇందుకోసం పంజాబ్ ముఖ్యమంత్రి మాన్‌తో సహా 70 మంది ఆప్ ఎంఎల్‌ఎలు వచ్చి ప్రచారం చేస్తున్నారు. పొలిటికల్ స్టార్టప్ లాంటి ఆప్ పదేళ్ల తర్వాత ఎలా తన స్థానం కాపాడుకుంటుందన్నదే అందరూ ఆసక్తిగా చూస్తున్న విషయం. 2027లో పంజాబ్ ఎన్నికలు వస్తాయి గనక ఢిల్లీని పోగొట్టుకుంటే అక్కడా నష్టం జరుగుతుందనే అంచనా ఆప్‌లో వుంది. వరుస ఆరోపణల తర్వాత ఆ పార్టీ కూడా కొంత ఆత్మవిమర్శ చేసుకుంటుందా లేదా అన్నది ముఖ్యమైన విషయం. ఊగిసలాటలు, అస్పష్టతలు, తొందరపాటు ప్రకటనలు మేలు చేయవని కూడా ఈ కాలంలో తేలిపోయింది.కేంద్ర నిరంకుశత్వం, అక్రమ కేసులతో వేధింపులు, తమ సంక్షేమ పథకాలు కీలకంగా ఆప్ ప్రచారం చేసుకుంటుండటమే గాక కొత్త పథకాలు కూడా ప్రకటిస్తున్నది. విద్యుత్ నీటి సరఫరా, ఆరోగ్యం విద్య, మహిళల బస్సు ప్రయాణం ఉచితమన్నది వారి వాగ్దానం.

దానికి తోడు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు రూ.2100 సహాయం చేస్తామంటున్నది. బిజెపి కూడా ఉచిత విద్యుత్ లాంటి వాగ్దానాలు చేయడంతో పాటు తాము వస్తే ఆప్ పథకాలను రద్దు చేస్తామన్నది ప్రచారం మాత్రమేనని ఖండిస్తున్నది. ఢిల్లీ ప్రచార భారం భుజాలపై వేసుకున్న ప్రధాని మోడీ మాట్లాడుతూ అన్నీ కొనసాగిస్తామని భరోసాతో ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్యారీ దీదీ యోజన జీవన్ రేఖ పేరిట రూ.2500 ఇస్తానంటున్నది. ఇలా మొత్తంపైన వాగ్దానాలు పథకాల పోటీగా ఎన్నికలు నడుస్తున్నాయి. వాస్తవానికి మీడియాను చూసే వారికెవరికైనా ఢిల్లీ కాలుష్యం గురించిన చర్చ, తీర్పులు కనిపిస్తాయి. ధరల భారం, నిరుద్యోగం వంటి వాటితో పాటు దేశ రాజధానిగా మౌలిక సమస్యలు, తీవ్ర కాలుష్యంపై తక్కువగా చర్చ నడుస్తుండడం ఒక విచిత్రం. బిజెపి అయితే వీటితో బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెస్తున్నది. ఓటర్ల జాబితాలోనూ మైనార్టీలను పెద్ద ఎత్తున తొలగించారనే ఆరోపణలున్నాయి. అందుకే ఎన్నికల సంఘం వాటిని తిరస్కరించేందుకు చాలా పెనుగులాడింది. ఈ మధ్యనే రైతుల ఆందోళన పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. ఢిల్లీ రాజధాని కావడంతో అక్కడ నిరసనలు తెలిపే హక్కు వంటి వాటిని కాపాడుకోవడానికి కూడా బిజెపిని ఓడించాలని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. స్వయంగా మోడీనే ప్రచార బాధ్యత మీద వేసుకోవడంతో పాటు ఎనిమిది నెలలుగా ఢిల్లీ ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆప్‌ను ఇక సహించం, మార్పు సాధిస్తాం అన్న ఎన్నికల నినాదం ఎత్తుకున్నారు. ఇన్నిటి మధ్యనా ప్రజల తీర్పు ఎలా వుంటుందో చూడాల్సిందే.

# సెల్‌ఫోన్‌లో బందీ అవుతున్న బాల్యం



అనంతపురంలో నాలుగు సంవత్సరాల పిల్లవాడు సరిగా మాట్లాడలేకపోవడం, వింతగా ప్రవర్తిస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పిల్లాడిని డాక్టరు దగ్గరకు తీసుకెళ్లారు. మీ వాడు ఎన్ని గంటలు సెల్ ఫోన్ చూస్తాడని డాక్టర్ అడగడంతో వారు బిక్కమొహం వేశారు. ఆ చిన్నారి సగటున రోజుకు కనీసం మూడున్నర గంటలు సెల్ చూస్తున్నాడని డాక్టర్ నిర్ధారించుకున్నాడు. ఎందుకు చూస్తున్నాడు? ఆ తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులు. తమ పనికి అడ్డు రాకుండా, గోల చేయకుండా వుండాలంటే సెల్ ఇవ్వడంతో ప్రారంభించి, చివరకు సెల్ లేకుంటే వుండలేని స్థితికి చేర్చారు. దీనివల్ల మాటలు, పరిసరాల పరిశీలన, తిండి, విశ్రాంతి అన్నింటికీ దూరమయ్యాడు. ఇది ఆ ఒక్క పిల్లాడి సమస్య కాదు. దేశంలో కోట్లమంది పిల్లల సమస్య. తల్లిదండ్రులను తీవ్రంగా ఆందోళన పరుస్తున్న ఆధునిక సమస్య.చిన్నపిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై 'లోకల్ సర్కిల్' అనే సంస్థ గత సంవత్సరం దేశవ్యాప్తంగా 296 జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న 46 వేల మంది తల్లిదండ్రులను సర్వే చేసింది. తమ పిల్లలు ఫోన్‌లో గేమ్స్ ఆడటం, ఓటిటి సినిమాలు చూడటం లాంటి వాటితో ఎక్కువ సమయం గడుపుతున్నారని తెలిపింది. దేశంలో 47 శాతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు స్మార్ట్‌ఫోన్ వ్యసనం ఉందని, పాఠశాలకు వస్తున్న పిల్లల్లో 67 శాతం మంది పిల్లలు పరధ్యానంగా వుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఆరు నెలల నుండి నాలుగు సంవత్సరాల లోపు వయసు చిన్నారుల్లో 73.34 శాతం మంది సెల్‌ఫోన్ చూస్తున్నారు. ఇందులో 19 శాతం మంది పిల్లలు మూడున్నర గంటల కంటే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడుపుతున్నారట! సెల్ ఫోన్ వాడకం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల్లో 89 శాతం మంది తమ పిల్లలకు సెల్ అలవాటు చేసింది తామేనని బాధపడుతున్నారు. అమెరికాలోని 'శాండియాగో స్టేట్ యూనివర్శిటీ' సైకాలజీ ప్రొఫెసర్ జీన్‌ట్వెంగె 8 నుండి 13 సంవత్సరాల లోపు పిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై చేసిన అధ్యయన నివేదిక విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. మొబైల్ వాడుతున్న యుక్తవయసు పిల్లలు ఒంటరితనంతో బాధపడుతున్నారని, తమను తాము గాయపరచుకోవడం, దూకుడుగా, అసహనంగా, వికృతంగా ప్రవర్తించడం, ఆత్మహత్యలు చేసుకోవడం 2020-23 మధ్య పెద్ద సంఖ్యలో పెరిగిందని ప్రకటించింది. 'అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్' అధ్యయనం ప్రకారం మన దేశంలోని కాలేజీ విద్యార్థుల్లో రోజుకు 2,617 సార్లు తమ సెల్‌ఫోన్లను క్లిక్ చేస్తున్నారని తెలిపింది. ఒకసారి సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వాడడం మొదలెట్టిన వారిలో 85 శాతం మంది వాటి వాడకాన్ని మానేయడం కష్టమని తెలిపారు. 33 శాతం మంది యువత భౌతికంగా స్నేహితులను కలవడం కంటే సెల్ ద్వారా మాట్లాడు కుంటున్నారు. సెల్ వాడుతున్న వారిలో 67 శాతం మంది ఆలస్యంగా నిద్ర పోవడం లేదా నిద్ర లేమితో బాధపడుతున్నారు. దేశంలో 19 సంవత్సరాల లోపు వారిలో అశ్లీల వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగిపోతున్నది. దీనివల్ల బాలనేరాలు పెరుగుతున్నాయి.దేశంలో దశాబ్దన్నర కాలంలో పెద్ద సంఖ్యలో విజృంభించిన అతి పెద్ద వ్యాపారం మొబైల్ సర్వీసే. 2015లో భారతదేశ జిడిపిలో టెలికాం రంగం వాటా 6.5 శాతం వుండగా, 2023 నాటికి 14.5 లక్షల కోట్ల వ్యాపారంగా మారింది. ఇందులో ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ నష్టాల్లో కూరుకుపోతుంటే ప్రైవేట్ కంపెనీలు కోట్లకు పడగలెత్తాయి. రిలయన్స్ జియో కంపెనీ 2018-19లో రూ.48,660 కోట్ల వ్యాపారం చేస్తే 2019-20లో రూ.68,462 కోట్లకు, ఇదే కాలంలో ఎయిర్‌టెల్ రూ.80,780 కోట్ల నుండి రూ.87,539 కోట్లకు, 'వి' కంపెనీ 37,823 కోట్ల నుండి 45,996 కోట్లకు వ్యాపారాన్ని విస్తరించుకున్నాయి. రిలయన్స్ జియో 40 శాతం, 'వి' 21 శాతంగా పెరిగితే, అనేక కష్టాలను, ఆటంకాలను ఎదుర్కొని టెలి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన బి.ఎస్.ఎన్.ఎల్ మాత్రం రూ.19,308 కోట్ల నుండి రూ.18,906 కోట్లకు దిగజారింది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2019లో బి.ఎస్.ఎన్.ఎల్, మహానగర్ టెలికాం నిగమ్ లిమిటెడ్‌కు చెందిన 93 వేల మంది ఉద్యోగులను 'స్వచ్ఛంద' పదవీ విరమణ పేరుతో ఇంటికి పంపారు. ఇది చాలదని ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 19 వేల మంది ఉద్యోగులను బలవంతాన బయటకు పంపాలని కేంద్రం నిర్ణయించింది. అంపశయ్యపై వున్న భీష్ముని లాగా బి.ఎస్.ఎన్.ఎల్ పరిస్థితి వుంటే అమృతం తాగిన సురుల వలే ప్రైవేట్ కంపెనీలు వెలుగుతున్నాయి. సెల్‌ఫోన్ వినియోగం చిన్నారుల జీవితాలను నాశనం చేస్తోంది. పొరపాటున పెద్దలు 'చందమామ రావే' అంటే సెల్ ఇవ్వవే అని పిల్లలు అంటున్నారు. అమ్మమ్మ, నానమ్మ కథలు వినేవారిని వెతుక్కోవలసి వస్తున్నది. ముక్కుపచ్చలారని పిల్లలు సెల్ ఇవ్వకపోతే తిండి తినే పరిస్థితి లేని దౌర్భాగ్యం అలుముకుంది. సెల్ చేతిలో వుంటే ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో కూడా తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో బాల్యం బందీ అయిపోయింది. అభం, శుభం తెలియని వయసులో ప్రేమలు, వ్యసనాలు పెరిగిపోవడానికి సెల్‌లు కారణమం అవుతున్నాయి. చిన్న వయసులో కంటి చూపు, వెన్నెముక, మెడనొప్పులు పెరిగిపోతున్నాయి. భావితరాలకు వస్తున్న సెల్ ప్రమాదాన్ని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించాయి. నివారణా చర్యలు తీసుకుంటున్నాయి. మన దేశంలోకి సెల్ ఫోన్ రావడానికి కారణమైన అస్ట్రేలియా 2020 నుండి అన్ని పాఠశాలల్లో సెల్ ఫోన్‌ను నిషేధించింది. 18 సంవత్సరాల లోపు వున్న పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరని ఇటీవల ఆ దేశ పార్లమెంట్ చట్టం చేసింది. జులై 2024 నుండి ప్రాథమిక, సెకండరీ విద్యార్థులు సెల్ వాడడాన్ని బెల్జియం నిషేధించింది. కెనడా 2024 నుండి పాఠశాలలతో పాటు, జూనియర్ కాలేజీలలో సెల్‌ఫోన్ల అనుమతి రద్దు చేసింది. చైనా 2021 నుండి పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రులు సమ్మతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సిందేనని చట్టం చేసింది. ఫిన్లాండ్, ఫ్రాన్స్, గ్రీస్, బ్రిటన్, అమెరికా, ఇటలీ, డెన్మార్క్ ఇలా 19 దేశాలు చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాయి.కానీ స్వయం ప్రకటిత మన విశ్వగురువుకు మాత్రం సెల్ ప్రమాదం నుండి పిల్లల జీవితాలను కాపాడడానికి తీరిక లేదు.

పైగా ఆ సెల్ నెట్‌వర్కులనే మతోన్మాద భావజాల వ్యాప్తికి, మూఢనమ్మకాల విస్తృతికి, ప్రత్యర్థుల వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడానికి వినియోగిస్తున్నారు. పిల్లల ఆరోగ్యం, విజ్ఞాన వికాసం, బంగారు భవిష్యత్తును కాపాడుకునేందుకు అనేకమంది తెలుగు నేలపై బాలోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ 'మీదే మీదే సమస్తం' అంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తుస్తున్నారు. సెల్‌ఫోన్ల నుండి పిల్లలను విముక్తి కల్గించాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే, ఇలాంటి బాలోత్సవాలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం.

సత్యమేవ జయతే



# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా కార్యకర్తల మధ్యలో నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారి సోదరులుపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్, మాజిద్ రామకృష్ణ,నర్సింలు, కౌన్సిలర్లు, తాహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,పండరి రెడ్డి ముంతాజ్ సెట్,మాణిక్యం,మాజీ ఎంపీటీసీ లు, శ్రీకాంత్ %జూఖఎం% ఛైర్మెన్,దిగంబర్ రెడ్డి, గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్ లు,జీవుల నాయక్ మాజీ ఎంపీపీ,శ్రీమతి భవాని మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,సిద్ధా రెడ్డి యూత్ కాంగ్రెస్ %అఎిఎ% నియోజకవర్గ అధ్యక్షులు, బి .రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఆకాశరావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శంకర్ ముదిరాజ్, దిల్ ధర్ ఖాన్,కిషన్ నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,వగ్గు శంకర్, సంగ్రామ్ నాయక్,దుర్గయ్య, నెహ్రూ నాయక్,పెద్ద సాయిలు, చందర్ రావు,వీరన్న,పండరి,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఉత్తుత్తి కానుకలు.. రీఛార్జులు

## సంక్రాంతి వేళ సైబర్ నేరగాళ్ల ఎరలింక్ నొక్కొతే.. మీ ఖాతా ఖాళీనే

### సీఎం కానుక అంటూ వాట్సప్ గ్రూపుల్లో తిరుగుతున్న మెసేజ్

**సత్యమేవ జయతే విజయవాడ** విజయవాడ : 'సంక్రాంతి సందర్భంగా ఖరీదైన చీర బహుమతికి మీరు ఎంపికయ్యారు. మీరు చేయాల్సింది... మీ పేరు, వివరాలు మాకు పంపడమే'. 'స్నేహితుడు మీకు సరికొత్త రూపంలో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతున్నారు. నీలిరంగు గీతను క్లిక్ చేయండి..' అంటూ మీ వాట్సప్ లేదంటే సెల్‌ఫోన్లకు మెసేజ్ వచ్చిందా... అయితే జాగ్రత్త.. అంటున్నారు సైబర్ క్రైం పోలీసులు. జనమంతా సంక్రాంతి సంబరాల్లో ఉంటే వారికి శుభాకాంక్షలు, ఉచిత కానుకల పేరిట లింక్‌లు పంపి సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలను ఖాళీచేసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి లింక్‌లు క్లిక్ చేయవద్దని.. ప్రధానంగా 'ఏపీకే' పేరుతో వచ్చే మెసేజ్‌ల జోలికి అసలు వెళ్లవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ క్లిక్ చేస్తే.. మీ సెల్‌ఫోన్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళుతుందని పేర్కొంటున్నారు.

సంక్రాంతికి లక్ష్మీదేవి మీ ఇంటికి వస్తుంది.. అమ్మవారి కాయిన్ పంపిస్తాం.. రూ.50 మాత్రమే అంటూ లింక్ పంపుతారు. నూతన సంవత్సరం సందర్భంగా రూ.749 విలువైన మూడు నెలల రీఛార్జి ఉచితం అని అంటారు. ఇవన్నీ మోసపూరితమే. పండగల



సందర్భంగా ఏ ఒక్కరూ ఎవరికీ ఉచితంగా కానుకలు ఇవ్వరనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు పోలీసులు. మరోవైపు ప్రభుత్వ పథకాలు పేర్లు చెప్పి, వాటికి మీరు ఎంపికయ్యారంటూ మోసం చేసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. పొరపాటున లింక్ క్లిక్ చేసి మోసపోతే తక్షణం 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరుతున్నారు.

# స్వామి వివేకానంద గారి జయంతి

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలోని స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాలవేసి స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించారుఅనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు అన్నారు స్వామి వివేకానంద గారు మన దేశభక్తి గురించి మరియు దేశ సంస్కృతి గురించి అనేక ఇతర దేశాలలో మన దేశం గొప్పతనం గురించి ఎంతో చక్కగా వివరించారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గా మనం జరుపుకుంతున్నం అని ఎమ్మెల్యే గారు అన్నారుకార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్ నర్సింలు, కౌన్సిలర్లు,ఆకాశ్ రావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, చంద్రశేఖర్ ఆచార్య, మధుసూదన్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం పోరాటాలుఅభినందనీయం.

## -సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

ఈరోజు సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి కల్లుగీత కార్మిక సంఘం రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ శాసన సభ్యులు చింత ప్రభాకర్ గారు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంగారెడ్డి గౌరవ శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ. కల్లుగీత కార్మిక సంఘం, గౌడ కులస్తుల సంక్షేమం మరియు కల్లుగీత కార్మికుల ఉపాధి కోసం వృత్తి రక్షణ కోసం, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించి వాటిని అన్నిటిని క్యాలెండర్ లో పొందుపరిచి, ఒక ఆకర్షణీయమైన నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.

గత10సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కోసం కార్మికుల ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, చెట్టు పన్ను రద్దు చేయడం, మూసివేసిన కళ్ళు దుకాణాలు తెరిపించడం, జిల్లాలోని %ఖీ% మంజూరు చేయడం, కళ్ళు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు నిలిపివేయడం, హరితహారంలో ఈత తాటి చెట్ల పెంపకాలు చేపట్టడం, చెట్టు మీద నుంచి పడితే మరణిస్తే 2 లక్షలు ఉన్న ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షలకు పెంచడం, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం, హైదరాబాద్ నక్లెస్ రోడ్ లో నీర స్టాల్ ను ప్రారంభించడం, హైదరాబాద్ కోక పేటలో గౌడ ఆత్మగౌరవ భవనంకు నిధులు భూమి మంజూరు చేయడం,మద్యం షాపులలో 10% గౌడ కులస్తులకు రిజర్వేషన్లు కల్పించడం, బీసీ కార్పొరేషన్ ద్వారా దహన సంస్కరణ కోసం తక్షణ సహాయం 25000 మంజూరు చేయడం, 50 సంవత్సరాలకే గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వడం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి గౌడ కులస్తులకు అండగా నిలబడడం జరిగిందని, సంగారెడ్డి జిల్లాలో గౌడ భవనం కోసం ఎకరం భూమి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు,, కొత్తగా ఏర్పడిన







కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎన్నికలలో అనేకమైన హామీలు ఇచ్చినప్పటికీ ఏడాది కాలంలో ఏ ఒక్కటి అమలు చేయలేదని వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు రాబోయే రోజులలో కల్లుగీత కార్మిక సంఘం చేసే పోరాటాలకు బి ఆర్ఎస్ పార్టీ తరపున నా తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తానని గౌడ కులస్తులందరికీ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి మల్ల గౌడ్ మాజీ జెడ్పిటిసి మనోర్ గౌడ్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ మాజీ ఎంపీటీసీ పాండుగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు నరసింహా గౌడ్ రామ గౌడ్. పరశురామ్ గౌడ్ , సంగారెడ్డి మండల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, నాయకులు వెంకటేశం గౌడ్ నరసింహా గౌడ్ సంగమేశ్వర్ గౌడ్ నాగేందర్ గౌడ్ (చిన్న గౌడ్) ప్రతాప్ గౌడ్, శ్రీధర్ గౌడ్ చిన్న గౌడ్, గోపాల్ గౌడ్, పవన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి



**సత్యమేవ జయతే – సంగారెడ్డి** ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానందుని జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంబల్ల ద దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడడంలో యువత ముందుండాలని దిశా, నిర్దేశం చేసిన మహా నాయకుడు వివేకనందుడు, దేశ సమగ్ర అభివృద్ధి యువత మీదనే ఆధారపడి ఉందని యువనాయకత్వంతోనే దేశం సర్వోన్నత అభివృద్ధి చెందుతుందని కావున యువకులు దేశం పట్ల,జాతి పట్ల భక్తి భావనలతోని సమాజ రక్షకులుగా, సమాజాన్ని ముందుండి నటించాల్సిందిగా వివేకనందుని ఆదర్శంగా తీసుకొని పయనించాలని తెల్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కొత్తగొల్ల మల్లేశం యాదవ్,చిత్తారి యాదగిరి మరియు జిల్లా నాయకులు ప్రకాష్ రాథోడ్, నందకిషోర్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ ప్రభుదాస్, బిక్షపతి గౌడ్, పురుషోత్తం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికతపై ఇంకా తేల్చని కమిటీ!



**సత్యమేవ జయతే హైదరాబాద్** హైదరాబాద్ : వచ్చే విద్యాసంవత్సరం 2025-26లో ఇంజినీరింగ్, ఫార్మసీ, ఇతర సెట్స్ ద్వారా ఉన్నత విద్యా కోర్సుల్లోని ప్రవేశాలకు స్థానికత నిర్ధారణకు ప్రభుత్వం నియమించిన నలుగురు అధికారుల కమిటీ ఈ అంశాన్ని ఇంకా ఎటూ తేల్చలేదు. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు కావడంతో ప్రవేశాల్లో కొత్త గా స్థానికతను నిర్ధారించాల్సి ఉంది.ఈ కమి టీ ఇంతవరకు ఏదీ తేల్చలేదు. రాష్ట్ర విభజన సమయంలో విద్యావకాశాల నిబంధనలను 10 ఏండ్లపాటు సడలించారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేండ్లు రాష్ట్రం లో చదివితే స్థానికులుగా పరిగణించారు. స్థానికత తేలితేనే ఎప్‌సెట్, ఇతర సెట్స్ నోటిఫికేషన్, షెడ్యూల్స్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది.ఇంత వరకూ దీనిపై ఎటువంటి స్పష్టత లేకపోవడంతో సెట్స్ షెడ్యూల్‌కు కాస్త సమయం పట్టే అవకాశముంది. నాన్ లోక్ అభ్యర్థులను అన్‌రిజర్వ్‌డ్ కోటా కింద పరిగణించాలని భావిస్తున్నట్టు తెలిసింది.ఇప్పటికే ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీలో చైర్మన్‌గా ఉన్నత విద్యామం డలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కన్వీనర్‌గా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, మెంబర్లుగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి ఉన్న విషయం తెలిసిందే.

తిరుపతిలో తొక్కిసలాట.. నలుగురు మృతి

సత్యమేవ జయతే – తిరుపతి

తిరుపతి విష్ణు నివాసం దగ్గర తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల కోసం భారీగా భక్తులు పోటెత్తారు.

దీంతో తీవ్ర తొక్కిసలాట జరగడంతో నలుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.పలువురు భక్తులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జనవరి 10, 11,12 తేదీల్లో వైకుంఠ దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు 1.20 లక్షల టోకెన్లను గురువారం ఉదయం నుంచి టీటీడీ జారీ చేస్తోంది. ఇందుకోసం బుధవారమే అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఒకేసారి భక్తులను వదలడంతో తీవ్ర తొక్కిసలాట జరిగింది. గురువారం ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని తొమ్మిది కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా వైకుంఠ దర్శనం టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. అయితే టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలివచ్చారు.

క్యూలైన్లలోకి భక్తులను ఒక్కసారిగా వదలడంతో తోపులాట జరిగింది. తొక్కిసలాటలో గాయపడిన భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. తోపులాట జరిగిన ప్రాంతాలకు విజిలెన్స్, పోలీసు బలగాలు భారీగా చేరుకున్నారు.

సమాచారం అందుకున్న టీడీడీ ఈవో శ్యామల రావు సంఘటనాస్థలికి చేరుకుని పరిస్థితుల్ని సమీక్షిస్తున్నారు. పోలీసులతో కలిసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలిస్తున్నారు.

## యువత ఎటువైపు వెళ్తుంది



**సత్యమేవ జయతే – మీ మల్లేష్ గౌడ్** ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ సమాజంలో చదువుకున్నటువంటి వాళ్ళు ఇప్పటి జనరేషన్ కావచ్చు ఇంతకుముందు జనరేషన్ కావచ్చు చదువుకున్న తర్వాత ఉద్యోగాల వైపే తప్ప బిజినెస్ అనే కాన్సెప్ట్ కానీ బిజినెస్ వైపు కానీ యువత ఆలోచించడం లేదు ఎంతసేపు ఉద్యోగాలు వైపే తప్ప మిగతా ఆలోచన లేకుండా పోయింది యువత ఒకసారి ఈ విషయం పైన ఆలోచించాలి అని కూడా చెప్తాను ఎందుకంటే బీసీ ఎస్సీ ఎస్టీ ఈ వర్గాలకు చెందిన వారే ఎక్కువగా కష్టపడి పని చేస్తా ఉంటారు అయితే ఈ వర్గాల్లో తల్లిదండ్రులు కూడా ఎంతసేపు బాగా చదువుకోవాలి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలి మంచి ఉద్యోగం చేయాలి. అదే చెప్తా ఉంటారు కానీ బిజినెస్ అనే ఆలోచన ఈ వర్గాలలో ఉండదు బీసీ ఎస్సీ ఎస్టీ తల్లిదండ్రులు కూడా బిజినెస్ చేయమని చెప్పి ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉంది ఆలోచించండి ఉద్యోగం చేయడం వల్ల నెలకు ఒకసారి శాలరీ రూపంలో డబ్బు వస్తుంది కానీ అదే బిజినెస్ లో ఎవరి టాలెంట్ ను బట్టి వాళ్లకి డబ్బు సంపాదించడం తెలుస్తోంది బీసీ ఎస్సీ ఎస్టీ తల్లిదండ్రులు కూడా ఒక నాలుగు ఎకరాల పొలం ఉంటే దాంట్లో ఒక అరయకరం పొలాన్ని తీసేయండి బిజినెస్ లో పెట్టుబడిగా పెట్టండి ఏది చేయకుండానే పెట్టుబడి పెట్టకుండానే బిజినెస్ చేయాలి అంటే కాదు కాబట్టి మీ పిల్లలకి మీరే సపోర్ట్ గా ఉండి వాళ్లని గొప్ప బిజినెస్ మాన్ గా తయారు చేయండి అంతేగాని మా ఇంటి ముందు వద్దన్నాడు మా ఇంటి అని కూడా వద్దు అన్నాడు మా పెద్దనాన్న ఒప్పుకోవట్లేదు మా చిన్న నాన్న బిజినెస్ కి పెట్టుబడిగా పెట్టొద్దని మా నాన్నతో చెప్పాడు ఇలాంటి వాళ్ళకి దూరంగా ఉండండి ఎందుకు చెప్తున్నా అంటే నీ ఎదుగుదల వాడికి ఇష్టం లేదు కాబట్టే చెప్తా ఉంటాడు కాబట్టి మీ తల్లిదండ్రులకు కూడా చెప్పండి నేను బిజినెస్ చేయాలనుకుంటున్నాను దయచేసి నన్ను నమ్మండి నాకు సపోర్ట్ చేయండి అని ఈ రాష్ట్రంలో కావచ్చు ఈ దేశంలో కావచ్చు బిజినెస్ లు చేసిన వాళ్ళు మాత్రమే గొప్ప స్థానాలలో ఉన్నారు ఉద్యోగం చేసిన వాళ్ళు ఉద్యోగస్తులుగానే ఉండిపోయారు మీకు మీరుగా ఒకసారి ఆలోచించండి ఒక నెలకి లక్ష రూపాయల జీతం తీసుకుంటున్న ఉద్యోగి కనీసం ఒక పది లక్షల రూపాయల కారు కొనాలన్నా 1000 సార్లు ఆలోచన చేస్తారు కానీ ఒక బిజినెస్ మాన్ కోటి రూపాయల కారు కొనాలన్నా అస్సలు ఆలోచన చేయడు ఎందుకంటే బిజినెస్ లో ఈరోజు ₹10 వస్తుంది రేపు 100 రూపాయలు వస్తుంది ఇలా చెప్పుకుంటూ పోతే ఇప్పటివరకు ఉన్న కోటీశ్వరులలో చాలామంది బిజినెస్ మాన్లే దయచేసి ఎస్సీ, ఎస్టీ బీసీ తల్లిదండ్రులు పిల్లలకి బిజినెస్ లో సపోర్టెడ్ గా ఉండండి వారిని అత్యున్నత స్థానాలలో పెట్టండి.

# నోటిఫికేషన్ వేయకుండా రిక్రూమెంట్ ఎలా చేస్తారు

### ఆస్పత్రిలో, కళాశాలలో

### పనిచేస్తున్న కార్మికులని తీసుకోవాలి

### కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికారులు



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ కళాశాలలో నోటిఫికేషన్ వేయకుండా కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ వాళ్లకు అనుకూలంగా ఉద్యోగాలు తీసుకున్న వారిని తొలగించి వారి స్థానంలో హాస్పిటల్లో మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులను తీసుకోవాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మెడికల్ కళాశాలలో కాంటాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నోటిఫికేషన్ వెయ్యకుండా పేపర్ ప్రకటన ఇవ్వకుండా తనకు అనుకూలంగా ఉన్న వాళ్లను కాంట్రాక్టర్లు ఉద్యోగాలు తీసుకోవడం జరిగిందని అన్నారు అధికారులు కాంట్రాక్టర్లకు తలోగ్గి కొందరు అధికారులు వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు అనేక సంవత్సరాల నుండి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను కాకుండా వేరే వాళ్ళని ఎలా తీసుకుంటారని ఆయన అన్నారు ఇందులో పని చేస్తున్న కార్మికులు అన్ని అర్హతలు ఉన్న వారికి ఉద్యోగాలు తీసుకోకుండా వేరే వారికి ఎలా ఉద్యోగాలు ఇస్తారని అన్నారు అలా చేస్తే మేము పోరాటం ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు కాంట్రాక్టర్లకు తలోగ్గి అధికారులు ఇదంతా చేస్తున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు ఇలా అధికారులు చేయడంతో అనేక మంది కార్మికులు కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు ఇచ్చిన వారిని తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న వారిని తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సదానందం మహేందర్ నాగరాజు సునీత లక్ష్మణ్ శ్రీనివాస్ నాగార్జున భాగ్యలక్ష్మి భార్గవి తదితరులు పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్యకు శుభాకాంక్షలు.

## నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల



**సత్యమేవ జయతే -ఖమ్మం** ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపికైన శ్రీమతి దొబ్బల సౌజన్య గారికి నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శు భాకాంక్షలు తెలియ చేసారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కార్యక్రమంలో దొబ్బల సౌజన్య గారికి బొకే అందించి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేసారు, ఈ సన్మాన కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించిన సౌజన్య గారు జిల్లాలో ఉన్న మహిళా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో వారికి వెన్నుదన్నుగా నిలిచి, అనేక ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి ఆనాటి అధికార పార్టీ టీఆర్ఎస్ ను తీటగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తన వంతు పాత్ర పోషించారు, పార్టీలో కార్యకర్తగా ఉండడానికే భయపడి ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితుల్లో ఒక మహిళగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల పట్ల తనదైన శైలిలో నిరసనలు ధర్నాలు నిర్వహించి ఫైర్ బ్రాండ్ గా నిలిచారు. మహిళ లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాడి కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలత పెంచేలా చేశారు, ఆమె కార్యదక్షత గుర్తించిన సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ మరొకసారి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారు పడ్డ కష్టానికి గీటు రాయి గా ఈ పదవి నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల వెంకన్న, గజ్జి సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి భమ్మిడి శ్రీనివాస రావు, నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీశైలం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్

### బండి సంజయ్ కోసం

### రేవంత్ బి.ఎస్.ఎఫ్ ఏర్పాటు.

### ప్రపంచస్థాయి గురుకులాలను

### నాశనం చేసే కుట్ర.





**సత్యమేవ జయతే - పెద్దపల్లి** ఈ రోజు పెద్దపల్లిలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ మేధోమదన సదస్సులో వ్యాపార నిపుణులతో కలిసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఇన్సూరెన్స్ కట్టి భరోసా కల్పించుకోవాలని, యూ రూల్ వంటి కంపెనీలు స్థాపించి ప్రపంచ పటంలో నిలవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో వందకు కేవలం 14 మందికే ఇన్సూరెన్స్ ఉందని గుర్తుచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో పూర్తిగా శిథిలమైతున్నదని అనేది వ్యక్తం చేశారు. ప్రజాపాలన బదులు ప్రతీకార పాలన అక్రమ కేసుల పాలన కొనసాగుతుందన్నారు. ఫార్ములా ఈ రేపు వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చేవన్నారు. 55 కోట్ల రూపాయలు ఎవరు పంపారు? ఎవరికి చేరాయి అనే వివరాలు స్పష్టంగా ఉన్నాయని, ఎక్కడా డబ్బు పక్కదారి పట్టలేదన్నారు. చేయని తప్పుకు కెటిఆర్ ను అరెస్ట్ చేయాలని చూశారన్నారు. ఫార్మలా ఈ రేసు, మొబిలిటీ వ్యాలీ రద్దు చేయకుంటే, తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ కు కేంద్రంగా మారేదన్నారు. అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడినందుకు రేవంత్ రెడ్డిపై 420,406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎ1 నిందితునిగా చేర్చాలన్నారు. ఎన్ని సార్లు విచారణ జరిపినా కేసులో ఏం ఆధారం ఉండదన్నారు. అసలు అక్కడ తప్పే జరగలేదన్నారు. రేపు రేవంత్ రెడ్డి దావోస్ లో, సింగపూర్ దేశాల్లో తిరిగి పెట్టుబడికోసం కంపెనీలను ఆహ్వానిస్తే వాటికి కేబినెట్ అప్రూవల్ ఉంటుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిందే ఫార్ములా ఈ రేస్ అన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సరిగా లేదని చెబుతూ, భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీసుపై దాడి జరిగితే, పోలీసులు పట్టించుకోకుండా నిందితుడిని సిఐ కుర్చీలో కూర్చోబెట్టి రాచ మర్యాదలు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులు జైలు శిక్ష అనుభవించి, 75 కేసులు ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. పోలీసుల బదులు రాక్షస గుండాలే చట్టాన్ని చేతిలోకి తీసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముందు ధర్నా చేస్తే తప్పు లేదు కానీ, ఎసిబి విచారణ అనంతరం నడిచి వెళ్తే కేసులు పెట్టడం ఏంటని నిలదీశారు. బిజెపి, కాంగ్రెస్ ఒకే తాను ముక్కలని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి కోసం, బండి సంజయ్ రేవంత్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ఏర్పాటు చేస్తే, రేవంత్ రెడ్డి బండి సంజయ్ కోసం బి.ఎస్.ఎఫ్ (బండి సంజయ్ సెక్యూరిటీ ఫోర్స్) ఏర్పాటుచేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి స్వయంగా మోడిని బడేభాయ్ అని పిలిచారని గుర్తుచేశారు. తాను కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తనని మనమంతా ఒక్కటే అనే భావనలో రేవంత్ ఉన్నారన్నారు. అందుకే బిఆర్ఎస్ బిజెపి కాదు, బిజెపి, కాంగ్రెస్ పార్టీలే ఒక్కటని వివరించారు. రాష్ట్రంలో గులుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్న ఆయన, కెసి ఆర్ పది ఏళ్లలో ప్రపంచస్థాయిలో నిలబెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే నాశనం చేసిందన్నారు. 54 మంది విద్యార్థులు చనిపోతే ఒక్క విద్యార్థి కుటుంబాన్ని కూడా సిఎం పరామర్శించలేదని, అసెంబ్లీలో కూడా వారి గురించి మాట్లాడకుండా, సినీ హీరో అల్లు అర్జున్ గురించి గంట సేపు మాట్లాడడం దారుణమన్నారు. గురుకులాలను నాశనం చేయడమే రేవంత్ లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. అంతేకాకుండా గురుకులాల్లో భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయలేదని, దుర్మార్గపు కార్యక్రమాలను ఆర్ఎస్ఎస్ వారితో చేతులు కలిసి రేవంత్ రెడ్డి పిల్లలను మార్చే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ గురుకులాల వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టం చేశారు. పెద్దపల్లి బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ మేధోమదన కార్యక్రమంలో టాటా కంపెనీ ఇన్సూరెన్స్ రంగంలో పనిచేసే నిపుణులు అరుణ క్వీన్, కందికంటి విజయ్, యూ రూల్ కంపెనీ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ గుంటికాడి రాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచంలో ఎక్కువ పని గంటలు ఉన్న టాప్ 5 దేశాలు ఇవే.. ఇండియా ఎన్నో ప్లేస్ అంటే..



**సత్యమేవ జయతే - జాతీయం** ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వారానికి 70 గంటల పని ఉండాలని చెప్పడం.. దానికి కొనసాగింపుగా ఎల్%డ%టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ 90 గంటల పనివేళలు ఉండాలనటం.. అంతేకాకుండా ఆదివారం పనిచేస్తే ఇంకా మంచిదని చెప్పడం వివాదాస్పమయ్యాయి. దీనిపై అదానీ, దీపికా పదుకొనే, ఆనంద్ మహీంద్ర లాంటి వారు సెటైర్లు వేయడం.. ఆగ్రహం వ్యక్తం చేయడం.. ఇప్పుడు చర్చనీయమైన అంశాలు ఇవే.

నిజానికి భారత్ లో వారానికి ఎన్ని పనివేళలు ఉండాలనే చర్చ ఎక్కువగా నడుస్తోంది. కొందరు ఎక్కువ వర్క్ చేయాలంటే.. కొందరు ఔట్ పుట్ బాగుండాలి.. గంటలతో పనిలేదు అంటున్నారు. ఈ సందర్భంగా.. అసలు ప్రపంచంలో 70 గంటల పని వేళలు.. లేదా అంతకంటే ఎక్కవ పని గంటలు ఉన్న దేశాలు ఎన్ని ఉన్నాయి..? మన ఇండియా ఎన్నో ప్లేస్ లో ఉందో తెలుసుకుందాం.

1. భూటాన్:తక్కువ జనాభా ఉన్నప్పటికీ భూటాన్ ప్రపంచంలోనే అందరికంటే ఎక్కువ గంటలు పనిచేస్తున్నారు. వారానికి సరాసరిగా 54.4 గంటలు పనిచేస్తున్నారు.
2. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ):యూఏఈ ఉద్యోగులు వారానికి 50.9 గంటలు పనిచేస్తున్నారు.
3. లెసెతో:సౌత్ ఆఫ్రికాలోని లెసెతో ప్రజలు వారానికి 50.4 గంటలు పనిచేస్తున్నారు.
4. కాంగో: కాంగోలో 48.6 గంటలు పని చేస్తున్నారు.
5. ఖతార్:ఖతార్ లో ఉద్యోగులు వారానికి యావరేజ్ గా 48 గంటలు పనిచేస్తున్నారు.

ఇండియా:ఎక్కువ పనిచేసే దేశాలలో ఇండియా వారానికి పని గంటలలో ప్రపంచ వ్యాప్తంగా 13వ స్థానంలో ఉంది. భారతీయులు యావరేజ్ గా 46.7 గంటలు పనిచేస్తున్నారు. అయితే 51శాతం జనాభా 49 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పనిచేస్తున్నారట.

ప్రపంచంలో అతి తక్కువ పని గంటలు ఈ దేశాలలోనే:

ఇక అతి తక్కువ గంటలు పనిచేసే దేశాలల లిస్టులో ఆస్ట్రేలియా ఖండంలోని వనౌతు దేశం ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఈ దేశంలో కేవలం 24.7 గంటలు మాత్రమే పనిచేస్తారు. కిరిబతి (27.3), మిక్రోనేషియా(30.4) దేశాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా తేనేటి విందుకు హాజరైన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### బాసు హనుమంతు నాయుడు గారు



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్** ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం తూర్పు తండా,ఇర్కిచేడు గ్రామంలో జరిగిన జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆహ్వాన మేరకు, వారు ఏర్పాటు చేసిన తేనిటీ విందు స్వీకరించారు....అనంతరం,బాసు హనుమంతు నాయుడు ను వారు శాలువాతో సత్కరించారు.....వీరి వెంట,పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,నందిన్నె మహదేవ్,వెంకటేష్ నాయుడు,శ్రీ రాములు,తిరుమలేష్,గంగాధర్, రవీందర్,అంజనేయులు,అంజి నాయక్,కామేష్ మరియు తదితరులు ఉన్నారు......

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



## జి చెన్నయ్య గారి 65వ జయంతి

**సత్యమేవ జయతే సంగారెడ్డి** సంగారెడ్డిలో ఆదివారం నాడు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారి 65వ జయంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి జనార్ధన్ మాల ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీ బక్కన్న మాల మహానాడు సదాశివపేట అధ్యక్షులు జే గోపాల్ మాల మహానాడు సీనియర్ నాయకులు శివరాములు హైదరాబాద్ హైటెక్ సిటీ ఇజ్జత్ నగర్ లో చెన్నయ్య గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి రూరల్ ఎస్ ఐ పి రవీందర్




**సత్యమేవ జయతే -సంగారెడ్డి రూరల్** వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు. సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని గ్రామీణ ఎస్ ఐ పి రవీందర్ కోరారు

సత్యమేవ జయతే



# గల్లంతైన ఐదుగురు యువకుల మృతదేహాలు లభ్యం...!!





**సత్యమేవ జయతే- సిద్దిపేట్ హైదరాబాద్**నగరంలోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం ఉదయం కొండ పోచమ్మ సాగర్ పర్యటనకు వెళ్లారు. అందులో కొందరూ రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఈత కొడుతూ సెల్ఫీలు తీసుకునే ప్రయత్నం చేశారు అయితే ఈ క్రమంలో ఆ యువకులు డ్యామ్ లోకి పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వారికి రక్షించేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నించినప్పటికీ.. ఐదుగురు యువకులు నీటిలో గల్లంతయ్యారు.మిగిలిన ఇద్దరినీ సురక్షితంగా బయటికి తీసుకురాగలిగారు. తాజాగా గల్లంతైన ఐదుగురు యువకుల మృతదేహాలను అధికారులు వెలికి తీశారు. దాదాపు 6 గంటల పాటు గాలింపు చర్యలు కొనసాగాయి. తొలుత దినేష్ మృతదేహం వెలికి తీయగా.. ఆ తరువాత ఒక్కొక్కరి మృతదేహాలను వెలికి తీశారు. చివరిగా లోహిత్ మృతదేహం వెలికి తీసేందుకు చాలా సమయం పట్టింది. మరణించిన వారు దినేష్, ధనుష్, జతిన్, లోహిత్, సాహిల్ గా గుర్తించారు. ఈ ప్రమాదం నుంచి మృగాంక్, ఇబ్రహీం బయటపడ్డారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలను పోస్ట్ మార్టం నిర్వహించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### -బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ

### పంజ విజయ్ కుమార్





**సత్యమేవ జయతే:మెదక్** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో మెదక్ ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని -బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ పంజ విజయ్ కుమార్ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తామన్నారు.నిజాం పేట మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కాగా ఆదివారం రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకొగా బీజేపీ పార్టీ పక్షాన పంజా విజయ్ కుమార్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మండల కేంద్రానికి వచ్చే గ్రామాలైన నస్కల్, రాంపూర్, నందగోకూల్, నగరంతండా గ్రామాల రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం హాయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర చేయడంతో రూ. 24 కోట్లను రోడ్డు మరమ్మతుల కోసం కేటాయించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రకాల పన్నులు విధించి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డు పడేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్, అర్ అండ్ బి ఈఈ గార్ల దృష్టికి సైతం తీసుకెళ్తే బిల్లులు కడితేనే పనులు ప్రారంభమవుతాయని చెప్పడం దారుణమన్నారు. ఈ విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందర్ రావు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అధికారులతో మాట్లాడితే తూతూమంత్రంగా ఒకరోజు మాత్రమే తాత్కలికంగా పనులు చేశారన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం రాని చర్చికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి, ప్రభుత్వానికి ఆదాయ వనరులు ఇచ్చే ఏడుపాయలను విస్మరించారని ఆరోపించారు. బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి ఏడుపాయల పర్యటనలో రూ. 32 కోట్ల నిధులను కేటాయించారని, ఆ నిధులు సైతం పంచాయితీ రాజ్ శాఖ ద్వారానే కేటాయించారని, ఎండోమెంట్ ద్వారా కేటాయించలేదన్నారు. ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నియోజకవర్గ సమస్యలను పరిష్కారించడంతో పాటు ఏడుపాయల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న శివరాత్రికి ఏడుపాయలకు భక్తులు భారీగా వస్తారని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రామాయంపేట్ నియోజకవర్గం కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నిద్రమత్తు వీడాలన్నారు లేనిపక్షంలో బీజేపీ తరఫున గ్రామాగ్రామానా.. ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి ఎమ్మెల్యే వైఫల్యాలను వివరిస్తామన్నారు. ఈ దీక్షలో లింగం, సంజీవ్, దుర్గయ్య, మెట్టు లింగం, పాగాలా ఎల్లంయాదవ్, కమ్మరిపల్లి ఎల్లయ్య, నరేష్‌గౌడ్, వెంకట్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వడ్ల శ్యాములు, బానుచందర్, ఎల్లగౌడ్, కార్తీక్, లక్ష్మన్ తదితరులున్నారు.

# స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం

### - దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద.

### - స్వామి వివేకానంద బోధనలు సదా అనుసరణీయం.



**సత్యమేవ జయతే: టేక్మాల్** స్వామి వివేకానంద బోధనలు సదా అనుసరణీయం వారి జీవిత చరిత్ర నేటి యువశక్తికి ప్రేరణ అన్నారు నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటికి ఎప్పటికి అసలైన ఆదర్శం అంటే స్వామి వివేకానంద అని వారు అన్నారు. నేటి యువత స్వామి వివేకానంద ఆశయాలను పాటిస్తూ ఆయన బాటలో నడవాలని వారు కోరారు. స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు, ఆలోచనలు భారతదేశానికి ఆయనిచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అన్నారు. లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి అని నినదించారని దేశ బలం శక్తి యువత చేతుల్లోనే ఉందనీ అనంతశక్తి మీలోనే దాగిఉందని, బలహీనులమని భావించకండి అని వారు పిలుపునిచ్చారు. వివేకానంద స్ఫూర్తిని కొనసాగిద్దాం అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ,నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్, నాయకులు మాన్ కిషన్,పాపయ్య,సిద్దయ్య, చింతా రవి,సుధాకర్, సురేష్, గోవింద చారి, కిషన్, సత్యం, యువజన సంఘాల నాయకులు బాల్ రాజ్, అంజయ్య, శేషు,దుర్గేష్, అనిల్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పికేఆర్ క్రికెట్ టోర్నమెంట్







**సత్యమేవజయతేనారాయణఖేడ్**నాగల్ గిద్ద మండల కరస్ గుత్తి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పిఎస్ఆర్ టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ లాంఛనంగా ఆడి ప్రారభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా పీసిఆర్ ఈ సందర్భంగా యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి శు భాకాంక్షలు తెలియజేశారు పీసీఆర్ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. ఓటమి అనేది రేపటి గెలుపుకు నాంది అని తెలియజేశారు. పీయస్ఆర్ టీమ్ సభ్యులు యువత అందరికి స్ఫూర్తి ఇస్తూ క్రీడాకారులకు ప్రోత్సహించాలని వారు తెలిపారు .అనంతరం మండలం నాయకులు తాజా మాజీ సర్పంచ్ గుండెరావ్ పాటిల్.అనిల్ పాటిల్.పిఏసీయస్ చేర్మెన్ శ్రీకాంత్,వైస్ చేర్మెన్ అంజి రెడ్డి,మాజీ ఎంపీటీసీ పండరి నాథ్ రావ్,నారాయణ్ జాదవ్,శ్రీకాంత్ స్వామి.యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.సచిన్ పాటిల్ శివరాజ్. ఆకాష్.పవన్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి.రహీమ్ జ్యోతిపూలె రాష్ట్ర అధ్యక్షులు,రూప్ సింగ్ మాజీ జడ్పీటీసీ,లక్ష్మణ్ జైస్వాల్, కాంగ్రెస్ నాయకులు గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర విషాదం.. మాజీ ఎంపి మందా జగన్నాథం కన్నుమూత



**సత్యమేవ జయతే – హైదరాబాద్**

హైదరాబాద్: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు.1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

## అందరిముందే కొట్టుకున్న ఎమ్మెల్యేలు!

## కలెక్టరేట్‌లో రసాభాసా..


## అందరిముందే కొట్టుకున్న ఎమ్మెల్యేలు!





**సత్యమేవ జయతే – కరీంనగర్** కరీంనగర్ కలెక్టరేట్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం జరగటంతో తోపులాటకు దారితీసింది.దీంతో తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్గా మారాయి.సంజయ్ మాట్లాడుతుండగా.. ఈ మేరకు సమావేశంలో సంజయ్ మాట్లాడుతుండగా సంజయ్ది ఏ పార్టీ అంటూ కౌశిక్ నిలదీయడంతో గొడవ మొదలైంది. దీంతో ఒకరిపైకి ఒకరు దూసుకురాగా అక్కడుతన్న వారంతా అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఆగకుండా కౌశిక్ రెడ్డి ముందుకు దూసుకెళ్లడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. పరస్పరం చేయి చేసుకున్నారు. దీంతో కౌశిక్ రెడ్డిని బలవంతంగా పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సమావేశఃలో మంత్రులు ఉత్తమ్, పొన్నం, శ్రీధర్ బాబు ఉండటం గమనర్హం. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి



**సత్యమేవ జయతే రామాయంపేట** ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్‌లోని శామీర్‌పేట చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ (25) శామీర్‌పేట సర్కిల్‌లోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసేవాడు. కొంతకాలంగా ఇంట్లోకి డబ్బులు పంపించకుండా పెట్రోల్ బంకులోనే ఉంటూ ఆన్‌లైన్ బెట్టింగులు ఆడుతున్నాడు.బెట్టింగ్‌లో సుమారు రూ.7.50 లక్షలు కోల్పోయాడు. పనిచేస్తున్న బంకులో మరో రూ.1.50 లక్షలు అప్పు చేశాడు. అన్ని కలిపి రూ.9లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చే మార్గం తెలియక ఆందోళనకు గురై శామీర్‌పేటలోనే రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి తండ్రి చాకలి లింగం, భార్య వినోద, ఏడాది కూతురు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు?

## పురాణాలు ఏం చెబుతున్నాయి?



**సత్యమేవ జయతే – తెలంగాణ** తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ ‘భోగి’తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.

### ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పి డి.జానకి,



**సత్యమేవ జయతే –మెహబూబ్ నగర్**

వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు.సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని తెలిపారు

# సంక్రాంతి పండుగ గురించి ఈ విషయాలు మీలో ఎంతమందికి తెలుసు!

**సత్యమేవ జయతే – తెలంగాణ**
సంబురాల సంక్రాంతి రానే వచ్చింది. సిరులెన్నో తెచ్చింది. ఈ పండుగ ఎన్నో సంప్రదాయాలు, రంగులతో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా పల్లెటూర్లలో డూడూ బసవన్నలు, హరిదాసులు, పగటి వేషగాళ్లు, ఎడ్లపందేలు, కుర్వ డోళ్ల సందడి మరింత ఆకర్షిణీయంగా నిలుస్తాయి. పంట చేతికొచ్చిన తర్వాత రైతులు సంతోషంగా జరుపుకొనే పెద్ద పండుగ. ఏడాది కాలంలో ఆరు నెలలు ఉత్తరాయణం అని, ఆరు నెలలు దక్షిణాయణమని అందరికీ తెలిసిందే. ఇంతటి ప్రాముఖ్యత గల సంక్రాంతి పండుగ విశేషాలను తెలుసుకుందామా.. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి.. పుడమి తల్లి పసిడి పంటలు అందించగా.. ప్రకృతి సింగారించుకుని పర్వదినానికి స్వాగతం పలుకగా%ొ% పట్టు పరికిణీలతో ఆడపడుచులు సందడి చేయగా.. ఇలా మూడ్రోజుల ముచ్చటైన పండుగ.. ముత్యాల ముగ్గులతో లోగిళ్లు నిండగా.. భోగ భాగ్యాలతో భోగి చేసుకోగా.. సంక్రాంతి సకల సంపదలు తేగా.. కనుమ కలిసి మెలిసి ఉండాలని దీవించే పొంగల్.. అష్టైశ్వర్యాలు సిద్ధించాలని.. ఆయురారోగ్యాలు సొంతమవ్వాలని.. మనసారా ఆకాంక్షిస్తూ.. కనువిందుగా నిర్వహించే పండుగ. తెలుగు లోగిళ్లలో నిండైన కాంతి.. గొబ్బెమ్మలు, నవధాన్యాలు, పతంగుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువులు.. కోడిపందేలు.. ఇలా పల్లె వాకిట ఆనందాన్ని నింపే పర్వదినం సంక్రాంతి. సోమవారం నుంచి పండుగ షురూ కానున్నది. దీంతో ప్రతి ఇల్లు కూడా రంగుల హరివిల్లు కానున్నది.







**భోగి ముచ్చట్లు**
సంక్రాంతికి ముందు రోజు భోగి జరుపుకొంటారు. ఈ రోజు సూర్యుడు ధనుష్ రాశిలోంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. స్వర్గలోకపు వాకిళ్లు తెరుస్తారని నమ్మకం ఉన్నది. మన రాష్ట్రంలో భోగిగా, రాజస్థాన్‌లో మకర సంక్రాత్‌గా, పంజాబ్‌లో హరిగా, నేపాల్‌లో మాఘె సంక్రాంతిగా, థాయి లాండ్‌లో సోంగ్‌క్రమ్‌గా, మయన్మార్‌లో థింగ్‌యాన్‌గా, అస్సాంలో బోగలిబెహుగా, తమిళనాడులో పొంగల్‌గా, ఒడిశాలో కొత్త సంవత్సరం ప్రారంభంగా భోగిని నిర్వహిస్తారు. పాత వస్తువులన్నింటినీ అంటించి భోగి మంటగా అభివర్ణిస్తూ మంట చుట్టూ బొడ్డెమ్మలు ఆడడం ఆనవాయితీ. అలాగే మహిళలు సంక్రాంతి నోములు ఆచరిస్తారు. ఈ రోజు నువ్వులు, బెల్లం, గుమ్మడి కాయలు, కూరగాయలు దానం చేస్తారు. చిన్నపిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదిస్తారు.
ఇలా చేస్తే విష్ణుమూర్తి స్వయంగా పిల్లలను దీవిస్తాడని ప్రతీతి.

**మకర సంక్రాంతి..**
నక్షత్రాలన్నింటినీ కలిపి 108 పాదాలుగా.. 108 పాదాలను 12 రాశులుగా విభజించారు. ఈ నెలలో సూర్యుడు ధనురాశి నుంచి మకర రాశిలో ప్రవేశిస్తాడు.. అందుకే మకర సంక్రాంతి అంటారు. తెలంగాణ ప్రాంతంలో నువ్వులు, బెల్లం, కలిసి లడ్డూలు, నువ్వుల రొట్టెలు, చెకోడీలు, చకినాలు వంటి వంటలు తయారు చేస్తారు. అలాగే కూరగాయాలన్నింటినీ వాయనంగా సమర్పించుకుంటారు. మకర సంక్రమణం రోజు నువ్వుల నూనెలో మహాలక్ష్మి కొలువై ఉంటుందని ప్రతీతి. తలకు నూనె రాసుకుని శనగపిండితో స్నానం చేస్తే సకల భాగ్యాలు కలుగుతాయన్నది విశ్వాసం.
కనుమ పండుగమూడ్రోజుల పాటు జరుపుకొనే సంక్రాంతి పండుగలో కనుమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పండుగను పశువుల పండగగా జరుపుకోవడం ఆనవాయితీ. కనుమ అంటే పశువు అని అర్థం. ఏడాదిపాటు పొలం పనుల్లో తమకు చేదోడు వాదోడుగా ఉన్న పశువులను పూజించడం ఆనవాయితీ. పశువులు, కొట్టాలను అలంకరిస్తారు. పొంగలిని నైవేద్యంగా సమర్పిస్తారు. అలాగే నేవైద్యాన్ని పొలంలో చల్లి పాడి పంటలు బాగా పండాలని వేడుకుంటారు.

**తండ్రీకొడుకుల అనుబంధానికి..**
సంక్రాంతి పండుగ తండ్రి, కొడుకుల అనుబంధానికి ప్రతీక అని ఎంతమందికి తెలుసు. ఆ తండ్రీకొడుకులు ఎవరు అనుకుంటున్నారా.? వారే సూర్యుడు, శని. మకర రాశి అధిపతి అయిన శనీశ్వరుడి ఇంటికి ప్రతి ఏడాది సంక్రాంతి రోజున మాత్రమే సూర్యుడు వెళ్తాడని, అందుకే సంక్రాంతికి సూర్య, శనిల అనుబంధానికి ప్రతీకగా చెప్పుకుంటారు. అంతేకాక భగీరథుడు తపస్సు చేసి గంగను భూమిపైకి రప్పించినది కూడా ఈరోజే అని పురాణాలు చెబుతున్నాయి.

**ముగ్గుల సంస్కృతి**
ముగ్గుల సంస్కృతి ఈ నాటిది కాదని, ఈ సంప్రదాయం వేలాది ఏళ్ల నాటి మొహంజొదారో, హరప్పా నాగరికతల నుంచి మొదలైందని చెబుతారు. అదే సంస్కృతిని నేడు దేశమంతటా, వివిధ రాష్ట్రాలలో జరుపుకొనే భోగి, సంక్రాంతి, కనుమల రోజు ఆడపడుచులు తమ ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులను వేస్తారు. వీటి మధ్యలో గొబ్బెమ్మలు ఉంచుతారు. ముగ్గును
లక్ష్మీదేవికి చిహ్నంగా భావిస్తారు. గొబ్బెమ్మలను పూజిస్తే శుభాలు కలుగుతాయన్నది నమ్మకం.

**డూడూ బసవన్నల సందళ్లు**
రావమ్మా మహాలక్ష్మీ.. రావమ్మా.. అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించే దృశ్యాలు నేడు పూర్తిగా కనుమరుగయ్యాయనే చెప్పాలి. అప్పుడప్పుడు అడపాదడపా కనిపించే దృశ్యాలను తిలకించడానికి పిల్లలు ఆరాటపడడం కనిపిస్తున్నది.

**ఊరూరా కైట్ ఫెస్ట్**
పంతగులను తయారు చేయడానికి జెండా, న్యూస్ పేపర్లు వాడేవారు. ప్రస్తుతం ప్లాస్టిక్‌ను వాడుతున్నారు. ముందుగా పేపర్‌ను చతురస్రాకారంలో తీసుకుని కత్తిరించాలి. రెండు వెదురు పుల్లలను తీసుకుని ఒక మూల నుంచి మరో మూలకు పుల్లను అతికించాలి. తర్వాత రెండో పుల్లను అర్ధచంద్రకారంలో ఒక మూల నుంచి మరో మూలకు అతికించాలి. దీంతో గాలిపటం తయారవుతుంది. అయితే ఎగరాలంటే సూత్రం ముఖ్యం. రెండు పుల్లలు కలిసే చోట ఒక ముడి మరో ముడిని కొద్ది దూరంలో కింది భాగంలో వేయాలి. సూత్రం ఆధారంగా గాలిపటానికి దారం కట్టి గాలిలో
ఎగురవేయాలి.

# అందరిముందే కొట్టుకున్న ఎమ్మెల్యేలు!

## కలెక్టరేట్‌లో రసాభాసా..

అందరిముందే కొట్టుకున్న ఎమ్మెల్యేలు!

**సత్యమేవ జయతే – కరీంనగర్** కరీంనగర్ కలెక్టరేట్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం జరగటంతో తోపులాటకు దారితీసింది.దీంతో తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్గా మారాయి.సంజయ్ మాట్లాడుతుండగా.. ఈ మేరకు సమావేశంలో సంజయ్ మాట్లాడుతుండగా సంజయ్ది ఏ పార్టీ అంటూ కౌశిక్ నిలదీయడంతో గొడవ మొదలైంది. దీంతో ఒకరిపైకి ఒకరు దూసుకురాగా అక్కడుతన్న వారంతా అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఆగకుండా కౌశిక్ రెడ్డి ముందుకు దూసుకెళ్లడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. పరస్పరం చేయి చేసుకున్నారు. దీంతో కౌశిక్ రెడ్డిని బలవంతంగా పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సమావేశఃలో మంత్రులు ఉత్తమ్, పొన్నం, శ్రీధర్ బాబు ఉండటం గమనర్హం. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

**సత్యమేవ జయతే రామాయంపేట** ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్‌లోని శామీర్‌పేట చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ (25) శామీర్‌పేట సర్కిల్‌లోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసేవాడు. కొంతకాలంగా ఇంట్లోకి డబ్బులు పంపించకుండా పెట్రోల్ బంకులోనే ఉంటూ ఆన్‌లైన్ బెట్టింగులు ఆడుతున్నాడు.బెట్టింగ్‌లో సుమారు రూ.7.50 లక్షలు కోల్పోయాడు. పనిచేస్తున్న బంకులో మరో రూ.1.50 లక్షలు అప్పు చేశాడు. అన్ని కలిపి రూ.9లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చే మార్గం తెలియక ఆందోళనకు గురై శామీర్‌పేటలోనే రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి తండ్రి చాకలి లింగం, భార్య వినోద, ఏడాది కూతురు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు?

## పురాణాలు ఏం చెబుతున్నాయి?

**సత్యమేవ జయతే – తెలంగాణ** తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.

## మెదక్ జిల్లాలో దారుణం.. మతిస్థిమితం లేని మహిళపై గ్యాంగ్ రేప్



**సత్యమేవ జయతే మెదక్** మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. మతిస్థిమితం లేని మహిళను ముగ్గురు యువకులు గ్యాంగ్‌రేప్ చేశారు. తప్పిపోయిన వేరే మహిళ కోసం సీసీ టీవీ ఫుటేజిని వెతుకుతున్న సమయంలో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మాసాయిపేట మండలం రామాంతపూర్‌లో ఓ మహిళ అదృశ్యమైంది. ఆమె కోసం పోలీసులు వెతుకుతున్న సమయంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలోని హంస దాబాకు చెందిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. ఈ క్రమంలో పోలీసులు షాకింగ్ విషయాన్ని గుర్తించారు.మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. దీంతో ఆ ముగ్గుర్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అత్యాచారానికి గురైన బాధిత మహిళను వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా.. ఆమె ఏ వివరాలు చెప్పలేకపోయింది. దీంతో బాధితురాలిని భరోసా సెంటర్‌కు తరలించారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం




**రామచంద్రాపురం:** రామచంద్రాపురంలోని సాయి నగర్ కాలనీలో "స్వామి వివేకానంద" జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ స్వామి వివేకానంద సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయులు యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తూ అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ కృష్ణమూర్తి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, సంతోష్ , గోపాలరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణరెడ్డి, శ్రీను, నాగరాజు, రమణ ,పెంటరెడ్డి, శ్రీనివాస్, సాయి, యాదయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి






## వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి

**సత్యమేవ జయతే:మెదక్** ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.పిహెచ్సి లల్లో వంద శాతం గర్భిణీల నమోదు చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోమాతా శిశు సంరక్షణ కేంద్రం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ , ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్ , పిహెచ్సి , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో, ఏఎన్ఎం,ఆశ లతో ఓపి , గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు వైద్య అధికారులు సబ్ సెంటర్ల వారీగా సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు.వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు.దీర్ఘాకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్బిఎస్కే టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు.ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై అవగాహనఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు.ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వివేకానందుని జయంతివేడుకలు

**సత్యమేవ జయతే: రేగోడు. ::** మండల కేంద్రమైన రేగోడు లోని ఉన్నంత పాఠశాల ఆవరణ ముందు ఆదివారం మండలంలోని వివిధ పార్టీ నాయకులు తో పాటు యువత స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వివేకా నందుని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్ ,రేగోడు ఎంపిటిసి గొల్ల నరసింహులు, రేగోడు ఎస్సై పోచయ్య, పి ఎ సి ఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు గోపాన పల్లి శంకరప్ప, డీలర్ ప్రభాకర్, మండల యువత పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సభలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే





**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ మండల పరిధిలోని జుజాల్ పూర్ గ్రామంలోని ఇద్రా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అధ్యాత్మిక మహాసభలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాఫేజే ఖురాన్ పూర్తి చేసుకున్న 21 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2005లో ప్రారంభమైన జుజాల్ పూర్ మదర్సా 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని సామరస్యంగా పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ట్రస్ట్ కు అభినందించారు. గుర్తింపు లేని మదర్సాలకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఖాళీ ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల పోస్టులు కూడా భర్తీ చేస్తామన్నారు. ఎంపీ నిధుల ద్వారా లైట్లు, ఎమ్మెల్యే నిధుల ద్వారా రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ మౌలానా అబ్దుల్ ఖవి ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, హనుమాండ్లు, జుజాల్ పూర్ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తాహెర్, మాజీ ఎంపీటీసీలు ముంతాజ్, పండరీ రెడ్డి, నాయకులు రహీం, ట్రస్ట్ బాధ్యులు అబ్దుల్ నాయీమ్, ముఫ్తి అనస్, ఖాయుమ్, నజీర్, సయీద్, గ్రామ పెద్దలు చోటుమియా,బషీర్ సాబ్,సుభాష్ రెడ్డి ,నరేష్ రెడ్డి, సంగారెడ్డి, కార్యదర్శి రాజ్ కుమార్,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.




# ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి జైశంకర్ ప్రాతినిధ్యం



**సత్యమేవ జయతే – న్యూఢిల్లీ** అధ్యక్షుడుగా 20న ప్రమాణం స్వీకరించనున్న ట్రంప్న్యూఢిల్లీ : యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) 47వ అధ్యక్షుడుగా ఈ నెల 20న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ భారత్ ప్రతినిధిగా హాజరవుతారు. జైశంకర్ తన యుఎస్ పర్యటనలో రానున్న ట్రంప్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సమావేశాలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఇఎఎం) ఆదివారం వెల్లడించింది. నవంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను ఓడించిన విషయం విదితమే. భారత్‌పై ట్రంప్‌నకు సకారాత్మక రాజకీయ దృక్పథం ఉందని, ఆయన ప్రభుత్వంతో 'ప్రగాఢ' సంబంధాలు నిర్మించి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి అనేక ఇతర దేశాల కన్నా భారత్ ఎక్కువ అవకాశవాద పరిస్థితిలో ఉందని జైశంకర్ క్రితం నెల చెప్పారు.

'అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ జె ట్రంప్ యుఎస్ఎ 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేయనున్న కార్యక్రమానికి 'ట్రంప్ వాన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కమిటీ ఆహ్వానంపై భారత ప్రభుత్వానికి విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నారు' అని ఎంఇఎ తెలియజేసింది. జెడి వాన్స్ యుఎస్ నూతన ఉపాధ్యక్షుడు. 'ఈ పర్యటనలో విదేశాంగ శాఖ మంత్రి రానున్న ప్రభుత్వ ప్రతినిధులతోను, ఆ సందర్భంగా యుఎస్‌ను సందర్శించే ఇతర ప్రముఖులు కొందరితోను కూడా సమావేశాలు జరుపుతారు' అని ఎంఇఎ ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్ యుఎస్‌కు అధ్యక్షుడు కావడం ఇది రెండవ సారి. ఆయన 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకు యుఎస్ 45వ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు.

# సరికొత్త రికార్డుకు చేరువైన ఇస్రో..! స్పేస్‌లో దగ్గరగా వచ్చిన ఉపగ్రహాలు..!



**సత్యమేవ జయతే – భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చరిత్రను సృష్టించేందుకు రెడీ అయ్యింది. స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా తొలిసారిగా స్పేస్ డాకింగ్ మిషన్‌ను నిర్వహించనున్నది. ఇందుకోసం నింగిలోకి పంపిన రెండు ఉపగ్రహాలను ఆదివారం మూడు మీటర్ల దగ్గరా తీసుకువచ్చింది. ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు ప్రస్తుతం మంచి స్థితిలో ఉన్నాయని.. డాకింగ్ ప్రక్రియ కోసం రెండు ఉపగ్రహాలను దగ్గరగా తీసుకువచ్చినట్లు ఇస్రో పేర్కొంది. ఈ రెండు ఉపగ్రహాలు ఫొటోలు, వీడియోలను రికార్డ్ చేసి పంపాయి. రెండు శాటిలైట్స్‌ను మొదట 15 మీటర్లకు.. ఆ తర్వాత మూడు మీటర్లకు తీసుకువచ్చింది. డేటాను మరింత విశ్లేషించిన తర్వాత డాకింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఇస్రో పేర్కొంది. ప్రస్తుతం డాకింగ్‌కు కేవలం 50 అడుగులు దూరంలో ఉన్నామని ఇస్రో పేర్కొంది. చిన్న అంతరిక్ష నౌకను ఉపయోగించి అంతరిక్షంలో డాకింగ్ ప్రక్రియను ప్రదర్శించడం డాకింగ్ ఉద్దేశం. అయితే, జనవరి 7, 9 తేదీల్లో డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) వాయిదాపడింది.

డిసెంబర్ 30న ఇస్రో స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను విజయవంతంగా ప్రయోగం చేపట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో తొలి లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ60 రాకెట్ రెండు ఉపగ్రహాలతో పాటు 24 పేలోడ్‌లను మోసుకెళ్లింది. దాదాపు 15 నిమిషల తర్వాత ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను వృత్తాకార క్షక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు రాకెట్లు ఒక్కోటి 220 కిలోల బరువు ఉంటుంది. డాకింగ్ పూర్తయితే.. ఈ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించనున్నది. భారత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించబోతున్నది. అలాగే, చంద్రుడిపైకి వ్యోమగాములను పంపాలని చూస్తున్నది. ఈ క్రమంలో సంక్లిష్టమైన మిషన్లకు తప్పనిసరిగా డాకింగ్ సాంకేతిక టెక్నాలజీ అవసరం. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనాకు మాత్రమే ఉన్నది. ఇస్రో డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతంగా నిర్వహిస్తే.. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నాలుగో దేశంగా నిలువనున్నది.

# అంబరాన్నంటిన సిఎంఆర్ మోడల్ స్కూల్ సంబరాలు..








**సిల్వర్ జూబ్లీ వేడుకలలో సందడి చేసిన విద్యార్థులు**

**ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు సాంస్కృతిక నృత్యాలు**

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్న మల్లారెడ్డి ప్రసంగం**

**కార్పొరేట్ సంస్థలకు ధీటుగా కొనసాగుతున్న సిఎంఆర్ విద్యా సంస్థలు**

**సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం**

**కష్టపడి చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**విద్యార్థులకు మాజీ మంత్రి మల్లారెడ్డి సూచనలు.**

**సత్యమేవ జయతే,కుత్బుల్లాపూర్ ప్రతినిధి:–**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సిఎంఆర్ విద్యా సంస్థలు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు అంబరాన్నంటాయి. గాజులరామారం మెయిన్ రోడ్డు ఇంద్రానగర్ లో గల సిఎంఆర్ మోడల్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సీఎంఆర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని విద్య సంస్థలలో నిర్వహించిన ఆటల పోటీలు, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను వివిధ రంగాలలో కనబరిచిన సిఎంఆర్ విద్యార్థులను ప్రశంసించి ప్రోత్సహించారు. కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా సిఎంఆర్ విద్య సంస్థలను స్థాపించి 25ఏళ్లు పూర్తి చేసుకోవడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను జీవితంలో ఉన్నతంగా స్థిరపడేలా సహకారమందించిన ఏకైక సంస్థగా నిలిచిందని వక్తలు ప్రసంగించారు.

**అంచెలంచెలుగా కష్టపడి ఎదిగిన– మాజీ మంత్రి మల్లారెడ్డి**

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. నేను పూలమ్మినా, పాలమ్మినా, బోర్ వెల్ నడిపినా, స్కూల్, కాలేజీలు, మెడికల్ కాలేజీలు, హాస్పిటల్ పెట్టి ఎలాంటి మాయ లేకుండా కష్టపడి అంచాలంచెలుగా ఎదుగుతూ నేడు ఈ స్థాయికి ఏదిగానని తెలిపారు. నేడు టెక్నాలజీ మీదనే జీవితాలు కొనసాగుతున్నాయని, విదేశాల్లో ఇప్పటికే రోబోలతోనే అన్ని పనులు నిర్వర్తిస్తున్నారని, మనుషులు చదువు లేకుండా జీవనం కొనసాగించడం అసాధ్యమని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే చదువును సద్వినియోగం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందని తన ప్రసంగంతో విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపారు. తను పాలు పూలు అమ్మిన రోజులు నేడు లేవని, నేడు చదువు లేకపోతే బతుకు దెరువు ఉండదని ఆయన చమత్కార మాటలతో విద్యార్థులు కేరింతలు వేశారు. విద్యార్థులు కూడా చిన్నప్పటి నుండి కష్టపడి చదివి మంచి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చదువు పై శ్రద్ధ పెట్టేలా తల్లి దండ్రులు చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి, పెరుగుతున్న టెక్నాలజీకి అణుగుణంగా విద్యార్థులు వారి తల్లి దండ్రులు మారాలన్నారు.కార్పొరేట్ సంస్థలకు ధీటుగా సామాన్య విద్యార్థులకు అండగా సిఎంఆర్

కార్పొరేట్ విద్య సంస్థలలో చేర్పించాలంటే సామాన్యులు మధ్య తరగతి తల్లిదండ్రులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు స్థోమతకు మించిన పరిస్థితి ఉంటుందని, కానీ కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సిఎంఆర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని సీఎంఆర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల ప్రదానంసిఎంఆర్ విద్యా సంస్థలు స్థాపించి సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా వివిధ క్రీడలు, ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ ఆటల పోటీలు చదువులో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.అంతేకాకుండా పదో తరగతి లో చక్కటి ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు 10 వేల రూపాయలు చెక్కులను అందజేశారు.సిల్వర్ జూబ్లీ వేడుకల్లో నృత్య ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు

సీఎంఆర్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు దేశ భక్తి, జానపదం, భక్తి పాటలతో నృత్యాలు చేసి వీక్షకులను ఆకట్టుకునేలా అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లలు ప్రదర్శనలు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. సిఎంఆర్ విద్యా సంస్థలలో తమ పిల్లల ఉన్నతంగా ఎదిగే అవకాశం కల్పిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రతినిధులు చింతల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, జానకిరామ్, కోలా వెంకటేష్, బోసాని బాలరాజు, డానియల్ రాజు, రాంబాబు, మహేష్, రవి, వినోద్, స్కూల్ ప్రిన్సిపల్ చక్రవర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏ ఓ ) సత్తిబాబు, డైరెక్టర్ ఎస్ కే రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిఎంఆర్ విద్యా సంస్థల ఔన్నత్యం పై ప్రసంగించారు.

# కలెక్టరేట్ లో రౌడీయిజం ప్రదర్శించిన పాడి కౌశిక్ రెడ్డి?



**సత్యమేవ జయతే కరీంనగర్** కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై చేయి చేసుకోవడమే కాకుండా రౌడీయిజం ప్రదర్శించాడు కరీంనగర్ జడ్పీ సమావే శంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జగిత్యాల సంజయ్ కుమార్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసు కుంది. ఏ పార్టీలో ఉన్నావ్ అంటూ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించడం తోనే ఇద్దరి మధ్య వాగ్వా దం మొదలైంది. ఈ వాగ్వా దం కాస్తా ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలోనే పాడి కౌశిక్ రెడ్డి సంజయ్ కుమార్ పై చేయి చేసుకున్నారు. ఈ దృశ్యాలన్నీ అక్కడి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయిసంజయ్ కుమార్ పై దాడి అనంతరం పోలీసులు పాడి కౌశిక్ రెడ్డి,ని బయటకు తీసుకెళ్లారు. బయటికి వెళ్లే క్రమంలోనూ ఆయన సంజయ్ కుమార్‌పై అసభ్యపదజాలంతో వ్యాఖ్యలు చేసుకుంటూనే వెళ్లారు. అమ్ముడు పోయిన ... కూ...,.లకు కూడా మాట్లాడాల్సిందిగా మైక్ ఇస్తారంటూ పాడి కౌశిక్ రెడ్డి, ఆగ్రహం వ్యక్తంచేసిన దృశ్యాలు మీడియాలో వైరల్ అయ్యాయి.

# ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి .

**నీలం మధు ముదిరాజ్.**

**సత్యమేవ జయతే పటన్ చెరువు**

**పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామంలో**

**ఘనంగా మల్లికార్జున స్వామి ఉత్సవాలు.లిపాల్గొని**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు..**



మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహొత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతు జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు, గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,వి నారాయణ రెడ్డి, ముత్తంగి అశోక్, బంటు రాములు,ప్రభు, గణేష్, ప్రశాంత్,మహేష్,సతీష్,చంటి, నాగరాజు, కురుమ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే
సోమవారం 13 జనవరి 2025

# కొండాపూర్ మండల పరిధిలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత ,ఉన్నత ,పాఠశాల విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.



**సత్యమేవ జయతే - కొండాపూర్** కొండాపూర్ : మండల పరిధిలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత ,ఉన్నత ,పాఠశాల విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ముఖ్యంగా పండుగ సందర్భంగా బాలురకు పతంగులు ఎగురవేయడం చాలా ఇష్టం. కొన్ని సందర్భాలలో పతంగులు కరెంటు తీగలు పైన పడినప్పుడు వాటిని తీయడానికి ప్రయత్నిస్తూ అపాయాన్ని కొనితెచ్చుకుంటారు కావున పతంగు ఖరీదు ₹10 అయితే మనిషి ఖరీదు జీవితాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి రావచ్చు, అదేవిధంగా ఇంటి పైన ఎగరవేస్తున్న సందర్భాలలో వెనుకకు నడుచు సమయంలో పైనుండి కిందికి పడిపోయా ఆస్కారం ఉంది కావున బాలురు పతంగులు ఎగరేసు తగు సూచనలు పాటిస్తూ ఎగరవేయగలరు అదేవిధంగా బాలికలు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ పండుగ ఆనందంగా గడపగలరు భోగిమంటల సందర్భంగలో మంటలకు దూరంగా ఉండాలని వారికి వారి తల్లిదండ్రులకు సూచించనైనది. పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం పూర్వము బల చక్రవర్తి అనే రాజు మన రాజ్యంలో పేదవారు అనే వేదం లేకుండా అందరికీ దానధర్మాలు చేసేవాడు. ఒకరోజు విష్ణుమూర్తి వామనుని అవతారంలో వచ్చి బలి చక్రవర్తి ని దానము ఇవ్వమని అడిగాడు దానికి బలి చక్రవర్తి అడగండి ఇస్తానని మాట ఇవ్వగా అప్పుడు వామామూర్తి మూడు అడుగుల దా నం ఇవ్వమని అడగగా అందులకు బలిచక్రవర్తి తీసుకోండి స్వామి అని మాట ఇచ్చినాడు అందులకు వామనుడు ఒక పాదము ఆకాశం పైన .ఒక పాదమును భూమిపైన మోపినాడు మూడవ పాదం ఎక్కడ పెట్టాలి అని బలి చక్రవర్తిని అడగగా స్వామి నా తల పైన పెట్టమని చెప్పి ఉన్నారు. అందులకు మూడవ పాదం బలిచక్ర వర్తి తలపైన మోపగా అతడు పాతాళ లోకా నికి పొవు సందర్భంలో స్వామి నాకు ఒక చిన్న కోరిక ప్రజలు ఎలా ఉన్నారో తెలవాలంటే నీకు సంక్రాంతి రోజున ప్రజలందరూ సంతోషంగా ఉంటారు ఆరోజు నీవు పైకి వచ్చి చూడగలవని వరమిచ్చి నందులకు ఈ పండుగ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకొంటారు . ఆలాగే పిల్లలా పాట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలి పిల్లలు దాబాల పైనా గాని రోడ్ల పైనా గాని గాలిపాటలని ఎగిరేసేటప్పుడు చాల జాగ్రతలు చెప్పాల్సిన బాధ్యత తల్లితండ్రులకి ఉంది. మండల విద్యాధికారి దశరథ్ కొండాపూర్ జిల్లా సంగారెడ్డి.

## పల్లె పల్లెనా కళా రూపాల ప్రదర్శన: ప్రజానాట్యమండలి ఎజిల్లా కార్యదర్శినాగభూషణం






**సత్యమేవ జయతే- కొండాపూర్** ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం మల్లెపల్లి గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కోలాటం శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ నాగభూషణం హాజరై ప్రసంగిస్తూ గ్రామ సీమల్లో అంతరించిపోతున్న కలలను బతికించుకోవాలని ఆయన అన్నారు గ్రామాల్లో కనుమరుగవుతున్న కోలాటం డప్పుల నృత్యం యక్షగానం గంగిరెద్దుల కథలు కనుమరుగవుతున్నాయి వృత్తిని నమ్ముకొని బతికే కళాకారులకు ప్రభుత్వం వృత్తి కళాకారులను ఆదుకోవాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని పింఛన్ సౌకర్యం ఇవ్వాలని కోరారు ఈనెల 25 తారీఖు నాడు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించబోయే సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ముఖ్య ఉద్దేశం తోటి ఈ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి కోత్లాపూర్. . తేర్పూర్. గంగారం. మల్కాపూర్ గ్రామాల నుండి కళాకారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోలాటం మాస్టర్ శంకర్ ప్రజానాట్యమండలి జిల్లా కోశాధికారి వి. ఏసు. కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య కళాకారులు అరుణ లలిత సంతోష నీరజ పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు కాదా అభివందనాలతో మీ ఏసు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు

## నాగర్‌కర్నూల్ లోక్‌సభ మాజీ సభ్యుడు డాక్టర్ మందా జగన్నాథం గారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం



**సత్యమేవ జయతే -నాగర్ కర్నూల్** నాగర్‌కర్నూల్ లోక్‌సభ మాజీ సభ్యుడు డాక్టర్ మందా జగన్నాథం గారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపంవ్యక్తం చేశారు. నాలుగుసార్లు లోక్‌సభ సభ్యుడిగా, సామాజిక, తెలంగాణ ఉద్యమకారుడిగా జగన్నాథం గారు పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. వారి మరణం తెలంగాణకు తీరని లోటు అని అన్నారు. జగన్నాథం గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం నుండి తీహార్ జైలుకు జైత్రయాత్ర

**-2013లో కెన్నాట్ ప్లేస్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు..**

**-13 ఏళ్ల తర్వాత 11 మంది నీ నిర్దోషులుగా తేల్చిన డిల్లి రౌస్ రెవెన్యూ కోర్టు**

**-కరుడుగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపిన జర్నలిస్టు,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఉపేందర్**








**సత్యమేవ జయతే -ఖమ్మం** ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం క్షేత్ర స్థాయి నుండి తీహార్ జైలు వరకు జైత్ర యాత్రను కొనసాగింది. 2013లో జాతీయ విద్యా రంగ సమస్యలు, ఉగ్రవాదని వ్యతిరేకంగా, కేరళ ఉమెన్ చాంది సోలార్ విద్యుత్ స్కామ్ పై కేరళ హౌస్, జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాకు ఎస్ ఎఫ్ ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపునిచ్చింది. ధర్నా లో ప్రస్తుత ఎంపీ రాజ్య సభ సభ్యులు, ఆనాటి అఖిల భారత అధ్యక్షులు వి శివదాసన్,ఖమ్మం జిల్లా కు చెందిన ప్రస్తుత జర్నలిస్ట్ అప్పటి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్ మరియు జేఎన్టీయూ విద్యార్థులతో సహా పలువురు 11 మంది అరెస్టు చేసీ కెనాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, తిహార్ జైలుకు తరలించారు.13 ఏళ్ళ సుదీర్ఘ కాలం విచారణ జరిపిన ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టు 2025 జనవరి 9 న 11 మంది నీ నిర్దోషులుగా తేల్చి తీర్పు ఇచ్చింది.

**ఖమ్మం జిల్లా నుండి తీహార్ జైలు కి వెళ్ళిన ఏకైక వ్యక్తి ఉపేందర్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలం మారుమూల గ్రామం పిని రెడ్డి గూడెం లో జన్మించి పాఠశాల విద్యను ఖమ్మం బజార్ పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్,డిగ్రీ శీలం సిద్ధారెడ్డి కళాశాలలో పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీ ద్వారా పీజీ, బీఈడీ పూర్తి చేశారు. పదో తరగతి పూర్తయ్యాక భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై 2002 నుండి 2015 వరకు పాఠశాల,కళాశాల, హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. విద్యార్థి పోరాటంలో భద్రాచలం నుండి ఖమ్మం నగరం లోని అన్ని స్టేషన్లలో దాదాపు 22 కేసుల నమోదు కబడ్డాయి. తీహార్ జైలు కేసుతో సహా ఖమ్మంలో నమోదైన ఏ ఒక్క కేసు కూడా ఉపేందర్ దోషి గా నిర్ధారించలేకపోయాయి. ఖమ్మం జిల్లా చరిత్రలో ఇప్పటివరకు తీహార్ జైల్లో ఈ ఒక్కరు కూడా జైలు జీవితం గడిపినట్టు రికార్డులో లేదు. కానీ విద్యార్థి ఉద్యమం పోరాటంలో ఖమ్మం జిల్లా నుండి 23 రోజులు జైలు జీవితం కారుడగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపారు.అనంతరం కండిషన్ బెయిల్ ద్వారా విడుదల అయ్యి నిరంతరాయంగా కోర్టు వాయిదాలకు ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టుకు హాజరయ్యారు.హై కోర్టు న్యాయవాది సుభాష్ చంద్రన్, మాజీ %ాఖీ×% కేంద్ర కమిటీ సభ్యులు, న్యాయవాది కృష్ణ ఎల్ ఆర్,40 మంది పోలీసులను , సాక్షుల అభియోగాలను తిప్పికొట్టారు. అప్పటి సిపిఎం పోలిటీబ్యూరో సభ్యులు , సునీల్ చోప్రా బృందాకరత్ ప్రత్యేకంగా అభినంది సత్కరించారు.

**అప్పటికైనా ఇప్పటికైనా అదిరేది లేదు- బెదిరిది లేదు: జర్నలిస్టు ఉపేందర్**

ఎస్ఎఫ్ఐ ఇచ్చిన స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని నిర్బంధాలను ప్రయోగించిన అదిరేది, బెదిరేది లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ప్రజా జీవితాల్లో మార్పులు లేవాన్నారు. సమస్త సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరప్రాయంగా ఏ రంగంలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని వదలబోనున్నారు. మమల్ని తీహార్ జైల్లో ఉన్న ప్రొఫెషనల్ కిల్లర్స్ తో నిర్భయ రేపిస్టులతో సమానంగా ఒకే బ్యారక్ వేయడం కొంతా బాధించిందనీ అన్నారు. జైల్లో భగత్ సింగ్ ,చేగువేరా, లెనిన్ కారల్ మార్క్స్, సుందరయ్యా లాంటి మహనీయులు పుస్తకాలు చదువుతూ మరింత స్ఫూర్తి పొందామని గుర్తు చేశారు

## దమ్ముంటే రాజీనామా చెయ్.. చూసుకుందాం: కౌశిక్ రెడ్డి సవాల్..




**సత్యమేవ జయతే-కరీంనగర్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఒకరిపై మరొకరు దాడి చేసుకోవడం తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కరీంనగర్ కలెక్టరేట్‌లో ఇవాళ (ఆదివారం) జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడేందుకు ప్రయత్నించగా కౌశిక్ రెడ్డి అడ్డుకున్నారు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఇది కాస్త ఇద్దరూ కొట్టుకునే స్థాయికి చేరింది. సమావేశంలో ఎమ్మెల్యేలు దాడి చేసుకోవడం ఉద్రిక్తతలకు దారి తీసింది. రంగంలోకి దిగిన పోలీసులు.. కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బయటకు లాక్కెళ్లారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..”జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలి. సంజయ్‌కు ఇదే నా సవాల్. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావు. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావు. ఇది మేము చూస్తూ ఉండాలా?. కచ్చితంగా నిలదీస్తాం. అడుగడుగునా అడ్డుకుంటాం. నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.15వేల రైతు భరోసా ఇవ్వాల్సిందే. ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికీ ఇవ్వాల్సిందే. ఎన్నికల హామీలో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాల్సిందే. కాంగ్రెస్ శ్రేణులు దౌర్జన్యాలు చేసి భయపెట్టాలని చూస్తే భయపడే ప్రసక్తే లేదు. ఆరు గ్యారెంటీలు ఇచ్చే వరకూ వారిని ప్రశ్నిస్తూనే ఉంటాం. 420 హామీలు అమలు చేసే వరకూ నిలదీస్తూనే ఉంటాం. కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే అది మీ వల్ల కాదు. అధికారులను కూడా హెచ్చరిస్తున్నా. కొంతమంది ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి కాక తప్పదు. నేడు అతి చేస్తున్న అధికారులను ఎవ్వరినీ వదిలిపెట్టమని” హెచ్చరించారు

## ఈనెల 17 నుంచి సీఎం రేవంత్ రెడ్డి, విదేశీ పర్యటన?



**సత్యమేవ జయతే-హైదరాబాద్**సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన షెడ్యూల్ ఖరా రైంది. జనవరి 17 నుండి 23వ తేదీ వరకు పెట్టుబ డులే లక్ష్యంగా ఆయన విదేశాల్లో పర్యటించను న్నారు. తొలుత రేవంత్ రెడ్డి సింగపూర్ వెళ్తారు. అక్కడ షాపింగ్ మాల్స్, స్టేడియంలు పరిశీలించను న్నారు.
ఆ తరువాత అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. రేవంత్ రెడ్డి, రెండురోజుల పాటు సింగపూర్‌లో పర్యటించ నున్నారు.జనవరి 19న సింగపూర్ నుండి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్తారు. దావోస్‌లో ప్రతీ సంవత్సరం జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. అక్కడ కూడా పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగనుంది. ఆ తరువాత జనవరి 23న ఇండియాకు తిరిగిరాను న్నారు.
సీఎం రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పెట్టుబడులు ఆకర్షించడం కోసం విదేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ నెల 14న ఢిల్లీలో జరగనున్న ఏఐసిసి సమావేశం కోసం ఆరోజే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడే ఏఐసీసీ సమావేశాలు చూసుకున్న తరువాత అక్కడి నుండే సీఎం రేవంత్ రెడ్డి, మళ్లీ విదేశీ పర్యటనకు వెళ్లను న్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు మం త్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతా ధికారులు కూడా వెళ్లే అవకాశం ఉంది.

# ఘనంగా ముగిసిన ఎస్ వి ఫోటోగ్రఫీ ముగ్గుల పోటీలు













### -భోగి మంటలు వెలిగించిన మేయర్

### బహుమతులు ప్రధానం చేసిన మేయర్ నీరజ

**సత్యమేవ జయతే- ఖమ్మం**ఖమ్మం నగరంలో సంక్రాంతి పండుగ పురస్కరణలో భాగంగా ఎస్ వి ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో 350 మంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ నీరజ పాల్గొన్నారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.తర్వాత భోగి మంటలను ఆమె వెలిగించారు.ముగ్గుల పోటీలో నిర్వాహకులు ప్రదర్శించిన గంగిరెద్దుల ఆటలు,కైట్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుంది.

**విజేతలు వీరే....**

ముగ్గుల పోటీలో మొదటి బహుమతిని ముదిగొండ మండల కేంద్రానికి చెందిన ఎం.నీరజ ఫ్రిడ్జ్ ను,సెకండ్ ప్రైజ్ గా గ్రైండర్ ను లక్ష్మీ స్రవంతి,థర్డ్ ప్రైజ్ గా నాలుగు బర్నలు కలిగిన గ్యాస్ స్టవ్ ను రూప గెలుచుకున్నారు.పోటీలో పాల్గొన్న పదిమందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఫోటోగ్రఫీ నిర్వాహకులు పాటిబండ్ల వీర వరప్రసాద్,డాక్టర్ వాసిరెడ్డి నిర్మల,జడ్జీలు గా కొణిజేటి రమాదేవి,పి.లక్ష్మీ,లక్ష్మీ రాజేశ్వరి,ఆలస్యం అప్పారావు,బాలాజీ,వేణు,రవి,
సిద్ధార్థ యోగ్స్ విద్యాలయం కృష్ణ

# అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పది బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్, ఓం ప్రకాష్




**సత్యమేవ జయతే నారాయణఖేడ్** అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని,రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలు కాపాడవచ్చు అని బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్ ఓం ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 45 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని అన్నారు. రక్తదానం చేసిన యువకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మునీర్, బ్లడ్ డోనర్స్ సభ్యులుసంతోష్ రావు, బంగార్రాజు, దశరథ్ కురుమ, పుండరికం, వైద్య సిబ్బంది, డాక్టర్ అరుణశ్రీ, విజయ్, సత్యనారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

**కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన జస్టిన్ ట్రూడో**

**ప్రధాని పదవి రేసులో అనిత ఇందిరా ఆనంద్**

**అనూహ్యరీతిలో పోటీ నుంచి వైదొలగిన అనిత**

**ఇకపై ఎంపీగా కూడా పోటీచేయబోనని వెల్లడి**

**కెనడా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్టు భారత సంతతి మహిళా నేత, ప్రస్తుత రవాణా శాఖ మంత్రి అనిత ఇందిరా ఆనంద్ ప్రకటించారు. ఇటీవల ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్టు జస్టిన్ ట్రూడో ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో తదుపరి ప్రధాని రేసులో అనిత కూడా ఉన్నారు. పీఎం రేసులో తుది ఐదు మంది నేతల్లో ఆమె ఒకరు.**

ఇప్పుడు అనూహ్య రీతిలో ఆమె రేసు నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు, మళ్లీ ఎంపీగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్తులో విద్యారంగంలో సేవలు అందించాలని కోరుకుంటున్నానని అనిత తెలిపారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పదవీ బాధ్యతల్లో కొనసాగుతానని వెల్లడించారు.

57 ఏళ్ల అనిత ఆనంద్ తమిళ, పంజాబీ మూలాలున్న వ్యక్తి. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన డాక్టర్, తల్లి పంజాబ్ కు చెందిన మహిళ. అనిత 2019లో కెనడాలోని ఓక్ విల్లే పార్లమెంటు స్థానం నుంచి గెలుపొందారు. ట్రూడో క్యాబినెట్ లో తొలుత ప్రజా సేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రవాణా మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సత్యమేవ జయతే-కోనాపూర్** కోనాపూర్ గ్రామంలో పట్లోళ్ళ శివనాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు... ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరై వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు... ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు...క్రీడకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు...

ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం, సుధీర్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, సదాశివపేట పట్టణ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న,జనరల్ సెక్రెటరీ వీరేశం, సంగమేశ్వర్ మాజీ సర్పంచ్, సలావుద్దీన్,మాజీ ఎంపిటిసి అల్లం లలిత, మరియు ఉప సర్పంచ్లు ,వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా హైద్రాబాద్ - విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు....



**సత్యమేవ జయతే- నల్గొండ** వాహన దారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ,ఎస్పీ శరత్ చంద్రపవార్ రోడ్ల మీద వాహనాలు నిలవకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు ఐజి ఆదేశం....వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచన...బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందిని కోరిన ఐజి సత్యనారాయణ,ఎస్పీ శరత్ చంద్ర పవార్.....

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**సత్యమేవ జయతే- సిద్దిపేట్** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 13-01-2025 ఉదయం 6:00 నుండి 28-01-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 13-01-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 28-01-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A%), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %ఙ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 23 %BNS%, ™d¿£ŒHŽ 70(%A), 70(B) 70 C%, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# త్రికోటేశ్వర స్వామి



పరమేశ్వరుడు జ్ఞానోపదేశం ఇచ్చిన పవిత్ర పుణ్యక్షేత్రమే కోటప్పకొండ. స ృష్టికర్త బ్రహ్మదేవునికే జ్ఞానోపదేశం ఇచ్చిన ప్రదేశంగా యుగయుగాల నుంచి ఖ్యాతిచెందింది. 'చేదుకో కోటయ్య.. మమ్మాదుకోవయ్యా...' అంటూ యల్లమంద కోటయ్యగా ప్రజల పూజలందుకొనే త్రికోటేశ్వరస్వామి వారి దేవాలయం గుంటూరు జిల్లా నరసరావు పేట సమీపంలోని కోటప్పకొండ గ్రామంలో ఉంది. మహాశివరాత్రి పర్వదినాల్లో అత్యంత రద్దీగా భక్తజనంతో నిండిపోతుంది.

**దేవాలయ చరిత్ర...** దీనికి కచ్చితమైన ఆధారాలేమి లేకపోయినప్పటికీ శాసనాల ఆధారంగా ఈ ఆలయాన్ని క్రీ.శ 1172లో నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులలో ఒకరైన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు భూరి విరాళాలు ఇచ్చారని శాసనాలు తెలుపుతున్నాయి. కోటప్ప కొండ ఎత్తు 1587 అడుగులు. త్రికోటేశ్వర స్వామి ఆలయం 600 అడుగుల ఎత్తులో ఉంది. ఈ కొండను ఏ కోణం నుంచి చూసిన మూడు శిఖరాలు కనబడుతుంటాయి. అందుకే దీనికి త్రికూటాచలమనే పేరు వచ్చింది. ఈ మూడు శిఖరాలను బ్రహ్మ, విష్ణు, రుద్ర రూపాలుగా భావిస్తారు.

**పురాణ కథనం...** శివుడు దక్ష యజ్ఞాన్ని భగ్నం చేసిన తరువాత బాలదక్షిణామూర్తి అవతారంలో బాలునిగా మారి కైలాసంలో కఠిన తపస్సును ఆచరిస్తూంటాడు. ఆ సమయంలో బ్రహ్మ దేవతలందరితోను కలిసి దక్షిణామూర్తిని సందరిస్తాడు. స్వామి వారిని మాకు జ్ఞానబోధ చేయమని వేడుకుంటారు. అప్పుడు పరమేశ్వరుడు త్రికూటాచలానికి వస్తే జ్ఞానాన్ని ఇస్తానని చెప్తాడు. అప్పుడు బ్రహ్మతో పాటు ఇతర దేవతలందరు కూడా త్రికూటాచలానికి వస్తారు అప్పుడు శివుడు త్రికూట కొండపైనే వెలసి వారందరికి జ్ఞానోపదేశాన్ని బోధిస్తాడు. ఆ ప్రదేశంలో ఉన్న గుడికే పాత కోటప్పగుడి అని పేరు. ఆలయం లోపలి లింగం కేవలం ఒక్క అడుగు మాత్రమే ఉంటుంది. గుడి ఉన్న శిఖరాన్ని రుద్ర శిఖరమని, పక్కన ఉన్న శిఖరాన్ని విష్ణు శిఖరమని అంటారు. దక్ష యజ్ఞం సమయంలో హవిస్సును స్వీకరించిన పాపం పోవడానికి విష్ణువు ఈ శిఖరం పై తపస్సు ఆచరిస్తాడు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై త్రిశూలంతో నేల మీద పొడుస్తాడు. అలా పొడిచినప్పుడు ఏర్పడ్డ రంధ్రాల నుంచి వచ్చిన జలాన్ని స్వీకరించి స్నానమాచరిస్తే సకల పాపాలు తొలుగుతాయని చెప్తాడు.

విష్ణువు శివుడు చెప్పిన విధంగా చేసి తన పాపాలను పోగొట్టుకుంటాడు. ఆ విధంగా ఇక్కడ వెలసిన శివున్ని పాపవినాశనేశ్వరుడనే పేరుంది. రుద్ర శిఖరానికి నైరుతి భాగంలో ఉన్న శిఖరానికి బ్రహ్మ శిఖరమని పేరు. రుద్రవిష్ణు శిఖరాలపై స్వయంభువుగా లింగాలు వెలిశాయి. కానీ బ్రహ్మ శిఖరం పై ఏమి లేకపోవడంతో బాధపడిన బ్రహ్మ శివుని కోసం తపస్సు చేసి లింగావిర్భవం అయ్యేటట్లు చేస్తాడు. ఈ ప్రదేశానికి తూర్పున మునిమంద/ ఎల్లమంద అనే పేర్లు గల చిన్న పల్లెటూరు ఉంది. ముందుగా బ్రహ్మాదిదేవతలంతా ఈ ప్రదేశంలో ఉన్నారని అందుకే ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చిందని ప్రశస్తి. బ్రహ్మ శిఖరం మీద ఉన్న లింగానికే కొత్త కోటప్పకొండ అని పేరు.

**మహాభక్తురాలు.. ఆనందవల్లి..** స్థలపురాణం ప్రకారం శివభక్తుడైన సాలంకయ్యకు శివఅనుగ్రహంతో ఐశ్వర్యం లభిస్తుంది. పరమేశ్వరుడు కొన్ని రోజుల పాటు జంగమదేవర రూపంలో అతని ఇంటికి వచ్చేవాడు. కొన్నాళ్లకు కనిపించలేదు. దీంతో సాలంకయ్య నిరాశ చెందాడు. ఆ సమయంలోనే ఒక దంపతులకు ఆనందవల్లి అనే పాప జన్మించింది. పెరిగేకొద్ది శివునిపై భక్తి పెంచుకొని శైవగీతాలు ఆలపించేది. కొంతకాలం అనంతరంతపస్సు చేయడంతో స్వామి ప్రత్యక్షమయ్యారు. ఆనందవల్లి ప్రతిరోజూ రుద్రాచలానికి వచ్చి శివలింగానికి పూజలు నిర్వహించేది. ఈ సంగతి తెలుసుకున్న సాలంకయ్య తనకు కూడా శివదర్శనం ఇప్పించాలని కోరాడు. అయితే ఆమె అంగీకరించక శివుని ఆరాధనలో కొనసాగింది. ఒక రోజు అభిషేకం కోసం జలం తీసుకువెళుతుండగా నీటి కొరకు ఒక కాకి బిందె మీద వాలింది. దీంతో ఆగ్రహించి కాకులు ఇక్కడకు రాకూడదని శాపం పెట్టింది. ఇప్పటికీ కాకులు ఈ క్షేత్రంలో రాకపోవడం విశేషం. ఆమె భక్తికి మెచ్చిన పరమేశ్వరుడుఆమెను కుటుంబజీవితం కొనసాగించమని బ్రహ్మచారిణిగా ఉన్న ఆమెను గర్భవతిగా మారుస్తాడు. అయినా ఆమె శివారాధన చేయడం మానలేదు. ఆమె భక్తికి మెచ్చిన ఈశ్వరుడు ప్రత్యక్షమై తానే ఆమె వెంట వచ్చి పూజలు స్వీకరిస్తానని అయితే ఇంటికి వెళ్లే సమయంలో తిరిగి చూడకుండా వెళ్లాలని ఆజ్ఞాపిస్తాడు. ఆనందవల్లి కొండ మెట్లు దిగుతూ ఒక చోట కుతూహలం కొద్దీ వెనక్కు తిరిగి చూడటంతో స్వామి వెంటనే అక్కడ వున్న గుహలో లింగరూపం ధరించాడు. ఆనందవల్లికి కుమారుడు జన్మించాడు. తాను వెనక్కు తిరిగిచూడటంపై వల్లి బాధపడింది. మరణానికి సిద్ధం కావడంతో పరమేశ్వరుడు ప్రత్యక్షమవుతాడు. ఆ సమయంలో బాలుడు కూడా అద ృశ్యమవుతాడు. ఇదంతా శివమాయ అని ఆనందవల్లి గ్రహిస్తుంది. అనంతరం శివునిలో ఆమె ఐక్యమైంది. మహాశివరాత్రి సందర్భంగా ప్రభల ప్రదర్శన అత్యంత వైభవంగా సాగుతోంది. జంగమయ్య చిత్రాలతో చిన్న ప్రభల నుంచి భారీ ఎత్తున ప్రభలను వూరేగింపుగా తీసుకువస్తారు. కొన్ని ప్రభలు యాభై అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉండటం విశేషం. గతంలో ఎడ్లబండ్లలో తీసుకువచ్చే వారు. ప్రస్తుతం ట్రాక్టర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

**దర్శన వేళలు...** ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మళ్లీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఉంటుంది. స్వామివారికి అర్చన, ఉచిత దర్శనం సమయంలో తీసుకుంటే రూ.5 టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కాకుండా ప్రత్యేక దర్శనం రూ.75, అష్టోత్రం రూ.100, అభిషేకం దంపతులకు మాత్రమే రూ.200, పంచ హారతి ఒక్కొక్కరికి రూ.100, పిల్లలకు అన్నప్రాసన చేయిస్తే రూ.150, అక్షరాభ్యాసం చేయిస్తే రూ.150 వీటితో పాటు వాహన పూజలు చేయించు కోవచ్చు. నవగ్రహ పూజ, శనిత్రయోదశి సందర్భాల్లో రూ.200 చెల్లించి పూజలు చేయించుకోవాలి. శాంతి యాదశాల పూజకు రూ.1116లు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం(ఒకే కుటుంబానికి) రూ.1116లు చెల్లించాల్సి ఉంటుంది. మూలవిరాట్ అభిషేకం పర్వదినాల్లో అయితే రూ.400 చెల్లించాలి. ఇవి కాకుండా ప్రత్యేక స్కీములు ద్వారా కూడా స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. జీవితకాల అభిషేకం (పదేళ్లు) రూ.2116లు, జీవిత కాల అష్టోత్రం (10 ఏళ్లు) రూ.1116లు, నిత్య గోత్రనామ పథకం ఏడాదికి రూ.1116లు చెల్లించాలి. కొండ వద్ద వసతిగ ృహాలు ఉన్నాయి. ఆనందవల్లి అతిథిగ ృహంలో గదికి రూ.250 చెల్లించాలి. తోట వారి అతిథిగ ృహంలో అయితే రూ.300, నంది అతిథిగ ృహంలో రూ.750 చొప్పున రుసుములు చెల్లించాల్సి ఉంది. పర్యాటక క్షేత్రం కోటప్పకొండ పర్యావరణ పర్యాటక క్షేత్రంగానూ అభివ ృద్ధి చెందుతోంది. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పర్యాటక క్షేత్ర అభివ ృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే భక్తుల కోసం బోట్ షికారు, టాయ్ ట్రైన్, బోట్ షికారు కోసం కాళింది మడుగు, పిల్లలు ఆడుకోవడానికి వీలుగా ఆట వస్తువులతో ఏర్పాటు చేసిన పిల్లల రాజ్యం, అక్వేరియం ప్రత్యేకంగా ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. త్వరలో తీగమార్గం రాబోతోంది. కార్తీక మాసం అనగానే సహజంగానే వనభోజనాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంటారు. అనేక పట్టణాల నుంచి, పిల్లల నుంచి పాఠశాలల విద్యార్థులను కార్తీక మాసంలో ఇక్కడ క్షేత్రానికి తీసుకువచ్చి అన్ని చూపించి భోజనాలు ఆయా పాఠశాలల యాజమాన్యాలే ఏర్పాటు చేస్తున్నాయి. ఇవికాకుండా కొండ కింద అన్ని సామాజిక వర్గాలకు అన్నదాన సత్రాలు ఉన్నాయి. ఇక్కడ ఈ సత్రాలకో ప్రత్యేకత ఉంది. గతంలో అయితే పండుగల సమయం లోనే ఉచిత భోజనం ఉంది. ఇప్పుడు భక్తులు ముందుగా వచ్చి చెబితే నిత్యం భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ, గుంటూరు వైపు నుంచి వచ్చే యాత్రికులు చిలకలూరిపేట మీదుగా, నరసరావుపేట మీదుగా కూడా కోటప్పకొండకు చేరుకోవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు ప్రాంతాల భక్తులు నరసరావుపేట మీదుగానే కోటప్పకొండకు చేరవచ్చు. మాచర్ల, గురజాల, కారంపూడి యాత్రికులు కూడా నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లే మార్గం ఉంది.

# రాశిఫలాలు



**మేషం :**
ఆదాయానికి తగ్గట్టుగా ప్రణాళికలు వేసుకుంటారు. స్నేహసంబం ధాలు బలపడతాయి. సంప్రదింపులతో తీరిక ఉండదు. మీ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయండి. పనులు మొండిగా పూర్తి చేస్తారు. అనునయ ంగా మెలగండి. పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెడతారు. అపరిచితులతో మితంగా సంభాషించండి. వివాహయత్నాలు తీవ్రంగా సాగిస్తారు. స్థల వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. దైవ కార్యక్రమాల్లో పాల్గొనండి. మంచి జరుగుతుంది.

**వృషభం :**
రుణ సమస్యల నుంచి విముక్తులవుతారు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. చాకచక్యంగా వ్యవహరిస్తారు. అవకాశాలు కలిసివస్తాయి. పనుల సానుకూలతకు మరింత శ్రమించాలి. ఖర్చులు అధికం. మీ సాయంతో ఒకరికి మంచి జరుగుతుంది. ఆసక్తికరమైన విషయాలు తెలుసు కుంటారు. అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. కార్యక్రమాలు వాయిదా వేసుకుంటారు. ఆరోగ్యం జాగ్రత్త. అమ్మవారికి కుంకుమార్చన చేయండి.

**మిథునం :**
శుభకార్యాన్ని ఆర్భాటంగా చేస్తారు. మీ ఉన్నతి కొందరికి అపోహ కలిగిస్తుంది. విమర్శలు పట్టించుకోవద్దు. ఖర్చులు అంచనాలను మించుతాయి. నిలిపివేసిన పనులు పునఃప్రారంభమవుతాయి. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. పాత పరిచయస్తులు తారసపడతారు. గృహంలో మార్పుచేర్పులకు అనుకూలం. పిల్లల విద్యాయత్నం ఫలిస్తుంది. వ్యవహారాల్లో జాగ్రత్త. అనుభవజ్ఞుల సలహా పాటించండి. దేవాలయాలు సంప్రదించండి.

**కర్కాటకం :**
నేటి రాశి ఫలాల ప్రకారం కర్కాటక రాశి వాళ్ళు అవిశ్రాంతంగా శ్రమిస్తారు. మీ కష్టం ఫలిస్తుంది. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులుంటాయి. దైవకార్యానికి విపరీతంగా వ్యయం చేస్తారు. దూరపు బంధుత్వాలు బలపడతాయి. కీలక పనులు, బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. సంస్థల స్థాపనలకు అనుకూలం. వేడుకలను ఘనంగా చేస్తారు. ఆరోగ్యం మందగిస్తుంది. ఆప్తులతో సంభాషిస్తారు. కీలక పత్రాలు అందుకుంటారు. సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం చేయండి.

**సింహం :**
వ్యవహార పరిజ్ఞానంతో నెట్టుకొస్తారు. ధనలాభం ఉంది. సభ్యత్వాల స్వీకరణకు అనుకూలం. వ్యాపకాలు అధిక మవుతాయి. ప్రత్యర్థులతో జాగ్రత్త. ఇతరులతో అప్రమత్తంగా ఉండాలి. మీ చొరవతో ఒకరికి మంచి జరుగుతుంది. దూరపు బంధుత్వాలు బలపడతాయి. కార్యక్రమాలు ముందుకు సాగవు. కుటుంబీకులతో సంప్రదింపులు జరుపుతారు. ఎదుటివారి అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. ఇష్టదేవతా ఆరాధన మంచిది.

**కన్య :**
రుణ ఒత్తిళ్లు ఆందోళన కలిగి స్తాయి. ప్రతి వ్యవహారం ధనంతో ముడిపడి ఉంటుంది. సన్నిహితుల వ్యాఖ్యలు మీపై సత్ప్రభావం చూపుతాయి. సకాలంలో పనులు పూర్తి చేస్తారు. కలిసి వచ్చిన అవకాశాలను వదులుకోవద్దు. కొత్త వ్యక్తులతో జాగ్రత్త. వాగ్వాదాలకు దిగవద్దు. చీటికి మాటికి అసహనం చెందుతారు. ఆప్తుల కలయిక ఉపశమనం కలిగిస్తుంది. ఆధ్యాత్మికతపై దృష్టి పెడతారు. లక్ష్మీదేవిని ఆరాధించండి. మంచి జరుగుతుంది.

**తుల :**
ప్రతికూలతలు అధికం. కార్య సాధనకు మరింత శ్రమించాలి. సమర్థతకు గుర్తింపు ఉండదు. అందరితోను మితంగా సంభాషించండి. నగదు డ్రా చేసేటపుడు జాగ్రత్త. స్థిమితంగా పనులు పూర్తి చేస్తారు. పిల్లలకు శుభపరిణామాలున్నాయి. ఒక సమాచారం ఆలోచింపచేస్తుంది. సన్నిహితులతో సంప్రదింపులు జరుపుతారు. పెద్దల చొరవతో ఒక సమస్య సానుకూలమవుతుంది. శుభకార్యానికి హాజరవుతారు.

**వృశ్చికం :**
సర్వత్రా యోగదాయకమే. శుభకార్యానికి సన్నాహాలు సాగిస్తారు. ఆప్తుల ప్రోత్సాహం ఉంటుంది. ముఖ్యమైన పనులతో తీరిక ఉండదు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులుంటాయి. పెట్టుబడుల విషయం పునరాలోచించండి. తొందరపాటు నిర్ణయాలు తగదు. అనుభవజ్ఞుల సలహా పాటించండి. గృహంలో మార్పుచేర్పులకు అనుకూలం. అప్రియమైన వార్త వినాల్సి వస్తుంది. దైవ, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంచి జరుగుతుంది.

**ధనుస్సు :**
అవిశ్రాంతంగా శ్రమిస్తారు. ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. వ్యవహారదక్షతతో నెట్టుకొస్తారు. ప్రముఖులతో పరిచయాలేర్పడతాయి. దుబారా ఖర్చులు తగ్గించుకుంటారు. పనులు చురుకుగా సాగుతాయి. సోదరులతో సంభాషిస్తారు. ఒక సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. సామరస్యంగా మెలగండి. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. ఒక ఆహ్వానం సందిగ్ధానికి గురిచేస్తుంది.

**మకరం :**
నేటి రాశి ఫలాల ప్రకారం మకర రాశి వాళ్ళు లక్ష్యసాధనకు ఓర్పు ప్రధానం. కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. సమర్థతకు గుర్తింపు ఉండదు. రాబోయే ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు సిద్ధంగా ఉంటాయి. కీలక వ్యవహారంతో తీరిక ఉండదు. పట్టుదలకు పోయి అవకాశాలను చేజార్చుకుంటారు. ఆత్మీయుల సలహా పాటించండి. కావలసిన పత్రాలు సమయానికి కనిపించవు. ఆరోగ్యం జాగ్రత్త. ఆత్మీయుల కలయిక ఉపశమనం కలిగిస్తుంది. శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయండి.

**కుంభం :**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరును. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరును శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ధనచింత ఉండదు. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. అన్నివిధాలా సుఖాన్ని పొందుదురు.

**మీనం :**
మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకు ంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది. నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు.

# కాణిపాకం-వినాయకుడు

**సత్య ప్రమాణాలకు నెలవుగా.. అసత్యాలు చెప్పేవారికి సింహస్వప్నంగా చిత్తూరు జిల్లా కాణిపాకం- శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయం భాసిల్లుతోంది.**

**కాణిపాకం వద్ద బహుదా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. సర్వమత ఆరాధ్యుడుగా కాణిపాకం వరసిద్ది వినాయకుడు పూజలందుకుంటున్నారు. ఈ స్వామికి హిందువులే కాదు. ఇతర మతస్థులూ మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా స్వామివారి దర్శనార్థం నిత్యం వందల సంఖ్యలో ముస్లింలు రావడం విశేషం. దేవుడు ఒక్కడే అన్న నిదర్శనం ఇక్కడ కనిపిస్తుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సైతం ఇతర మతస్థులు పాల్గొంటారు. క్షేత్రచరిత్ర/ స్థలపురాణం: సుమారు 1,000 ఏళ్ల కిత్రం ఈ ఆలయ నిర్మాణం జరిగినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి వాళ్లుగా జన్మించారు. కర్మఫలాన్ని అనుభవిస్తూ.. ఉన్న పొలాన్ని సాగు చేసుకొంటూ జీవించేవారు. ఒక దశలో ఆ గ్రామం కరవు కాటకాలతో అల్లాడింది. గ్రామస్థులకు కనీసం తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకని దుస్థితి నెలకొంది. కరవును జయించాలని సంకల్పించిన ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏతం బావిని మరింత లోతు చేయాలనుకున్నారు. ఆ మేరకు బావిలో తవ్వుతుండగా ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని తొలగించే యత్నంలో పార రాయికి తగిలి రాయి నుంచి రక్తం చిమ్మింది. రక్తం అంగవైకల్య సోదరులను తాకగానే.. వాళ్ల వైకల్యం తొలగింది. జరిగిన ఈ విచిత్రాన్ని తెలుసుకున్న గ్రామస్థులు ఆ స్థలానికి వచ్చి బావిని పూర్తిగా తవ్వి పరిశీలించారు. బావిలో 'గణనాథుని' రూపం కన్పించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో దాన్ని పూజించి స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించారు. స్వామికి గ్రామస్థులు సమర్పించిన కొబ్బరికాయల నీరు 'కాణి'భూమి( కాణి అంటే ఎకరం పొలం అని అర్థం) మేర పారింది. అప్పట్నుంచి విహారపురి గ్రామానికి 'కాణిపారకరమ్' అన్న పేరు వచ్చింది. కాలక్రమంలో అదే 'కాణిపాకం'గా మారిందని ప్రశస్తి.**

కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల దేవుడిగానూ ప్రసిద్ధికెక్కారు. స్వామివారి ఎదుట ఎవరైనా తప్పుడు ప్రమాణం చేస్తే.. వారిని స్వామియే శిక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వ్యసనాలకు బానిసలైన వారు (తాగుడు, దురలవాట్లు) స్వామివారి ఎదుట ప్రమాణం చేస్తే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం. అసెంబ్లీలో సైతం రాజకీయ నేతలు 'కాణిపాకం'లో ప్రమాణం చేద్దామా? అని సవాల్ విసురుకోవడం స్వామి మహిమను చెప్పకనే చెబుతోంది..!

**నిత్యం పెరిగే స్వామి :** వరసిద్ధి వినాయకుడు నిత్యం పెరుగుతున్నాడు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఉంది. యాభై ఏళ్లనాటి వెండి కవచం ప్రస్తుతం స్వామివారికి సరిపోవడం లేదు. 2002 సంవత్సరంలో భక్తులు స్వామివారికి విరాళంగా సమర్పించిన వెండి కవచం సైతం ప్రస్తుతం స్వామివారికి ధరింపచేయడం సాధ్యం కావడం లేదు. కాణిపాకం శివ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లుతోంది. ప్రధాన గణనాథుని ఆలయం దగ్గర్నుంచి అనుబంధ ఆలయ నిర్మాణాలకు సంబంధించి విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. ఒకే చోట వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, మణికంఠేశ్వర, వరదరాజులు, వీరాంజనేయ స్వామి వారి ఆలయాలున్నాయి.

**బ్రహ్మహత్యా పాతక నివారణార్థం :** స్వయంభువు వరసిద్ధి వినాయకస్వామి గుడికి వాయువ్య దిశగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. దీన్ని 11 వ శతాబ్దంలో చోళరాజు కుళొత్తుంగ మహారాజు నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. బ్రహ్మహత్యా పాతక నివ ృత్తి కోసం శివుడి ఆజ్ఞ మేరకు ఈ ఆలయం నిర్మించారట! అద్భుత శిల్పకళ ఈ ఆలయం సొంతం. ఇక్కడ మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయ గాలి గోపురం, ప్రాకార మండపాల్లో శిల్పకళ ఉట్టిపడే దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. లోపల మరగదాంబిక అమ్మవారి గుడి ఉంది. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు. ఏటా అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

**దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు :** మణికంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రతి గురువారం దక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేస్తారు. సర్పదోష పరిహారార్థం.. వరదరాజ స్వామి ఆలయ నిర్మాణం స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి వరదరాజస్వామి ఆలయ నిర్మాణం జరిగింది. గణనాథుని ఆలయానికి ఎదురుగా ఉన్న ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి పురాణాల్లో ఓ కథ ప్రచారంలో ఉంది. జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహారానికిగానూ శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఆలయంలోని మూలవిరాట్ ఆకారంలో సుందరశిల్ప కౌశల్యం ఉట్టిపడుతుంది. ఆలయంలో నిత్యం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తుంటారు.

**పంచామృతాభిషేకం టిక్కెట్ ధర: రూ. 550**
సేవాఫలితం: స్వామివారిని పంచామ ృతాలతో అభిషేకం చేయడం పుణ్యఫలం. ఈ సేవల్లో పాల్గొనడం వలన అన్ని కష్టాలు తొలగుతాయి.

**గణపతి హోమం టిక్కెట్ ధర: 500**
**సేవాఫలితం:** 'కలౌ చండీ వినాయకః' అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు.. చండి(దుర్గా), గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నాలు, ప్రతి పనికి పోటీ, ఏదో ఒక ఆటంకం జరగవచ్చు. అన్ని విఘ్నాలను అధిగమించాలి. అంటే గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి. స్వామివారి సన్నిధిలో గణపతి హోమం చేసుకోవడం వల్ల విఘ్నాలు తొలగిపోతాయి. సకల శుభాలు కలుగుతాయి.

**గణపతి మోదకపూజ టిక్కెట్ ధర: 300**
గణపతి పురాణంలో సహస్రనామాల్లో 'మోదక ప్రియాయ నమః' అని ఉంది. మోదకం అంటే కుడుములు అని అర్థం. హిందువులు ఏ శుభకార్యం చేయాలన్న ముందుగా వినాయకుడికి కుడుములు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆలయంలో గణపతి మోదక పూజ చేయడం వల్ల స్వామివారి అనుగ్రహం పొందుతారు.

**సహస్ర , వ్రతపూజ టిక్కెట్ ధర :** రూ. 150, రూ. 58
సేవాఫలితం: 'కలౌ గణేశ' స్మరణాముక్తి అన్న నానుడిని అనుసరించి స్వామివారికి 1008 నామాలు అర్పించడం వల్ల విశేషఫలం కలుగుతుంది.

**మూల మంత్రార్చన టిక్కెట్ ధర : రూ. 300**
సేవాఫలితం: వినాయకుని గణాధిపతిగా నియమించిన తర్వాత.. అక్కడ విష్ణుమూర్తి దర్శనమిచ్చారు. వినాయకుడు విష్ణువు చేతిలోని సుదర్శన చక్రాన్ని తీసుకున్నాడు. విష్ణువు అడిగినా తిరిగి ఇవ్వలేదు. దీనికి బదులుగా ఏదైనా వరం కోరుకొమ్మని విష్ణుమూర్తి అంటే త్రినేత్రములు గల శిరస్సు కావాలని గణపతి కోరతాడు. అప్పుడు విష్ణుమూర్తి బ్రహ్మదేవుని సహాయంతో నారికేళాన్ని సృష్టించి ఇచ్చాడని పురాణాలు చెబుతున్నా యి. అందుకే గణపతిని అవాహనం చేసి నారికేళంతో పూజిస్తే మహాగణపతి సంతుష్టి చెందుతారు. సకల విఘ్నాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయి.

**సంకటహర గణపతి వ్రతం టిక్కెట్ ధర: రూ. 151**
సేవాఫలితం: గణేశ పురాణంలో ఈ వ్రతానికి విశేష స్థానం కల్పించారు. దీన్ని శ్రీ క ృష్ణుడు, బ్రహ్మదేవుడు తదితరులు ఆచరించారు. సంతానం, వ్యాపార అభివ ృద్ధి, సకల విఘ్నాలు తొలగడం, ముఖ్యంగా కోర్టు వ్యవహారాల్లో జయం కలగడానికి దీన్ని ఆచరిస్తారు.

**పూలంగి సేవ టిక్కెట్ ధర: రూ. 1,000**
సేవాఫలితం: వివిధ రకాలైన పుష్పాలను గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, స్వామివారికి విశేష పుష్పాలకంరణ చేస్తారు. రంగుల పుష్పాలతో స్వామివారిని పూజించడం వల్ల లక్ష్మీ అనుగ్రహం, సౌభాగ్యం కలుగుతాయి.

**అక్షరాభ్యాసం టిక్కెట్ ధర: రూ. 116**




సేవాఫలితం: చదువుల తండ్రి వినాయకుడు. అలాంటి వినాయకుడి ఆలయం వద్ద అక్షరాభ్యాసం చేసుకుంటే పిల్లల చదువులు వ ృద్ధి చెందుతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో నిత్యం అక్షరాభ్యాసం జరుగుతుంటుంది.

అన్నప్రాసన టిక్కెట్ ధర: రూ.116
**సేవాఫలితం:** పిల్లలకు అన్నప్రాసనం, విశిష్ఠరోజున చేస్తారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆలయంలో అన్నప్రాసన చేయడం శుభం. ఇక్కడ అన్నప్రాసన చేయడం వల్ల పిల్లలకు జీవితంలో మంచి జరుగుతుంది. మొదటి పూజలు అందుకునే వినాయకుడి ఆలయంలో అన్నప్రాసన చేస్తే మంచిదని పురాణాలు చెబుతున్నాయి.

**వివాహ ఆహ్వానపత్రికలకు పూజలుటిక్కెట్ ధర: రూ. 51**
**సేవాఫలితం:** వివాహం చేసుకునే నూతన జంటలకు సంసార జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులు జరగకుండా ఉండాలని వినాయకుని చెంత పూజలు చేస్తారు.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

**రక్తం.. శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయిలో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.**



**ఏంటీ తలసేమియా?**

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

**లక్షణాలు**

–తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

–ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

–ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

–తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

–ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

–శారీరక ఎదుగుదల కనిపించదు.

–పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.


–కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

–కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

–బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

**నిర్ధారణ ఎలా?**

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.



**ఎలా వస్తుంది?**

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**

–ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

–దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

–తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

–తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

–క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.


–వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.

–తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

–నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.



# చిన్న వయసులో గుండె సమస్యలా..

వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే! గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు.

మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60–70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

**మానసిక ఒత్తిడి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

**ఆ ఒక్కటే కాదు**

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.

**1. కండరాలు**

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

**2. కవాటాలు**


గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి–ఎకో), ఎంఆర్ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

**3.విద్యుత్ వ్యవస్థ**

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

**4. రక్తప్రవాహ వ్యవస్థ**

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.



**జీవనశైలి ప్రభావం**

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

**రక్తనాళాలు.. ధూమపానం**

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

**రక్షణ కవచాలు..**

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

ధూమపానం మానేయాలి.

తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.

తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.

ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.

బరువు పెరగకుండా చూసుకోవాలి.

వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.

షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.

తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

మితిమీరిన వ్యాయామమూ వద్దు.

ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.

పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.

ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.

కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.

చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.

ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

**కొలెస్ట్రాల్‌తో తిప్పలు**

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

**ఆహారపు అలవాట్లు**

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

**శ్రమ లేకపోవడం**

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.

**అధిక బరువు, ఊబకాయం**

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

**దురలవాట్లు**

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.